

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 21 | నవంబర్ | 2025 | పేజీలు : 21





# అంచనాల్లో ఆశావహులు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ పై ఆశలు

### ఏయే స్థానాలు వస్తాయన్న లెక్కలపై ఆరా

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 20, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రిజర్వేషన్ కోటా 50 శాతం కు మించొద్దని కోర్టు చెప్పడం తో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల ను ప్రభుత్వం పాత పద్ధతిలోనే అమలు చేయనుంది. ఈ నేపథ్యంలో ఆశావహుల్లో అంచనాలు మొదలయ్యాయి. ఏయే స్థానాల్లో తమకు అనుకూలంగా వస్తాయన్న దాని పై లెక్కలు వేస్తున్నారు. మరో వైపు పాత పద్ధతిలోనే అమలు చేస్తుండడంతో ఇప్పటి వరకు ప్రకటించిన స్థానాల్లో ఎవరి స్థానాలు గల్లంతు అవుతాయో మిగతా 2లో..

# సవాల్ స్వీకరించి

### గన్ మెన్లు లేకుండా హనుమకొండ బస్టాండ్ కు ఎమ్మెల్యే నాయిని

### చిరు వ్యాపారులను ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే

2 లో





కేంద్ర ప్రభుత్వ పథకాలు సకాలంలో

# లబ్ధిదారులకు అందాలి

అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పనిచేయాలి

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు అండ్ దిశా కమిటీ ఛైర్మన్ పోరిక బలరాం నాయక్

2 లో

### ప్రజలకు స్పీడ్ జస్టిస్ అందించే లా పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలి

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా క్రైమ్ రివ్యూ



3 లో

### శ్రీ భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న సినీ హీరో ఆది సాయి కుమార్, అర్జున శంభాల చిత్రం యూనిట్



2 లో

### డ్రగ్స్ రహిత సమాజమే మనందరి లక్ష్యం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

3 లో




### ఆదమరిస్తే.. అగమ్య గోచరమే...

జాతీయ రహదారిపై భారీగా గోతులు

నిత్యం జరుగుతున్న ప్రమాదాలు పట్టించుకోని జాతీయ రహదారి అధికారులు

2 లో



# అంచనాల్లో ఆశావహులు

మొదటి పేజీ తరువాయి..

ఎవరివి ఉంటాయోనని పోటీకి సిద్ధమవుతున్న ఆశావహులు అంచనా లు వేసుకుంటున్నారు. ఇందులో బీసీ, జనరల్, ఎస్సీ, ఎస్టీ స్థానాలు ఎక్కడ వస్తాయి గతంలో వచ్చిన రిజర్వేషన్లు రొటేషన్ లో ఎక్కడెక్కడ మారిపో నున్నాయన్న వివరాలను సేకరించే పనిలో పడ్డారు. తాము పోటీ చేయా లనుకున్న స్థానాలు జనరల్ కు వస్తాయా లేకపోతే రిజర్వేషన్ లో బీసీ లకు వెళతాయా అన్న సందిగ్ధంలో ఉన్నారు. ఎవరికి వారు ఎక్కడ ఏ రిజర్వేషన్లు వస్తాయనే దానిపై ఆశావహులంతా లెక్కల పై ఆరా తీస్తు న్నారు. వాటి ప్రకారం తమకు ఏ స్థానంలో పోటీకి అవకాశం దక్కుతుందనే దానిపై లెక్కలు వేసుకుంటున్నారు. అవకాశం కోసం అప్పుడే ముఖ్య నేతలు, ఎమ్మెల్యే చుట్టూ తిరగడం మొదలు పెట్టారు. అయితే వచ్చే నెల 11 లోపు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడ వచ్చనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని ఆ తరువాత ఎంపిటిసి, జడ్పిటీసీ ఎన్నికలు జరుగుతాయని మంత్రి సీతక్క తెలిపారు. పంచాయతీ ఎన్నికలు ముందు గా నిర్వహించకపోతే మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధు లు ల్యాప్స్ అయ్యే అవకాశం ఉందని అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎంపిటిసి, జెడ్పిటీసీ స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్న ఆశావహుల్లో అయోమయం నెలకొంది. నిన్నా మొన్నటి వరకు పలువురు సర్పంచ్ , వార్డు మెంబ ర్లకు కాకుండా ఎంపిటిసి , జెడ్పిటిసిలుగా పోటీ చేయాలని భావించిన వారు జీపీ ఎన్నికలే ముందుగా జరగనుండడం తో వేచి ఉండాలా , పంచాయతీ ఎన్నికల్లో పోటీ పడాలా అన్న సంశయం నేతలను వెంటాడుతోంది.

### లెక్కల పై ఆరా...

గ్రామాలు, మండలాల్లో ఏ ఏ స్థానాలు వస్తాయన్న లెక్కల పై పోటీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. అయితే గతంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కు చట్టబద్ధత లేకపోవడంతో ఎన్నికల నోటిఫికేషన్ రద్దయింది. దీంతో ప్రభుత్వం మంత్రి వర్గ సమా వేశాన్ని నిర్వహించి పాత రిజర్వేషన్ల ప్రాతిపదికన ఎన్నికలకు వెళ్లాలని నిర్ణ యించింది. గ్రామాల్లో అభివృద్ధి పనుల నిమిత్తం కేంద్రం నిధులు రావాల్సి ఉన్నందున గ్రామ పంచాయతీ ఎన్నికలు ముందుగా నిర్వహిం చాలని , పరిషత్ ఎన్నికలను బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై చట్టబద్ధత వచ్చాక జరపాలని చూస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. దీంతో గ్రామాల్లో రిజర్వేషన్ల పై పోటీకి సిద్ధమవుతున్న ఆశావహులు ఆరా తీస్తున్నారు.

### ఏర్పాట్ల లో యంత్రాంగం...

స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్ల పై పూర్తి స్థాయిలో దృష్టి సారిం చింది. ఇప్పటికే ఎన్నికల సంఘం సీఎస్, డిజిపి , ముఖ్య అధికారులతో ఎన్నికల సంఘం కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్పంచ్ ,వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు , అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను మూ డు విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందిం చాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.

## రామప్పను సందర్శించిన విదేశీయులు



వెంకటాపూర్ (రామప్ప) నవంబర్ 20మేజర్ న్యూస్ సూర్య: మండలంలోగల పాలంపేటలోని రామప్ప దేవాలయంను జర్మనీ, యుకే దేశాలకు చెందిన నికోలస్ మిహేలా, స్కంద, లూనిస్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించగా అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ విజయ్ కుమార్ లు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామప్ప దేవాలయం, శిల్పకళ నైపుణ్యం మహా అద్భుతంగా ఉందని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట దేవాదాయ, టూరిజం, పురావస్తు శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీస్ లు శ్రీనివాస్, అరుణ్, శ్రీకాంత్, దశరత్, బద్రు, ఉన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సినీ హీరో ఆది సాయి కుమార్, అర్జున శంభాల చిత్రం యూనిట్



హనుమకొండ, నవంబర్ 20, మేజర్ న్యూస్: వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి అమ్మవారిని గురువారం ప్రముఖ తెలుగు సిని హీరో అది సాయి కుమార్, అర్జున శంభాల చిత్రం యూనిట్ దర్శించుకొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్నపన మండపంలో శ్రీ భద్రకాళి శేషు , వేద పండితులు మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మ వారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు అందచేశారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త తొనుపునూరి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే.. అగమ్య గోచరమే...



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 20 (మేజర్ న్యూస్): జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారిపై ఏర్పడిన గోతుల కారణంగా నిత్యం అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఓవైపు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎన్నో పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ స్థానికంగా స్పందించాల్సిన జాతీయ రహదారి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ రహదారిపై వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనాలు గోతులను చూసి సడెన్ బ్రేక్ వేయడంతో జారిపడ్డ సంఘటనలు అనేకం. కుటుంబ సమేతంగా లగేజితో వెళుతున్న ఎన్నో ద్విచక్ర వాహనాలు ఈ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చలువాయి, గోవిందరావుపేట గ్రామాలలో ఏర్పడిన భారీ గుంతలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. భారీ వాహనాల సైతం ఈ గోతులలో పడి అవస్థలు పడుతున్నారు. ఇటీవల చల్వాయి గ్రామంలో వేగంగా వస్తున్న కారు సడన్ గా గోతిలో పడటంతో వాహనంలో ప్రయాణిస్తున్న ఏడుగురు ప్రయాణికులు తృటిలో తప్పించుకున్నారు. వాహనానికి సంబంధించిన కార్ టైర్ ఊడి పోగ ఈ ప్రమాదంలో వాహనదారులు క్షేమంగా బయటపడ్డారు. ఏది ఏమైనా గోతులను పూడ్చి జాతీయ రహదారిపై సురక్షితమైన రవాణా సౌకర్యాన్ని కల్పించాలని వాహనదారులు కోరుతున్నారు. టోల్గేట్ పేరుతో వసూలు చేస్తున్న టోల్ యాజమాన్యం సౌకర్యాలపై మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి జాతీయ రహదారిపై పడిన గోతులను పూడ్చాలని, ప్రమాదాలు నివారించాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు సకాలంలో లబ్ధిదారులకు అందాలి




ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 20 (మేజర్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు అండ్ దిశా కమిటీ ఛైర్మన్ పోరిక బలరాం నాయక్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా కమిటీ సమావేశం పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంనకు భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, దిశ కమిటి మెంబర్ పూర్ణచందర్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దిశా కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు అంకిత భావంతో పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులు అంచనాలు తయారు చేసి సమర్పించిన పక్షంలో కేంద్రం నుండి నిధులు తేవడానికి సహకరిస్తానని, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాబట్టుకొని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజల ప్రయోజనార్థం అమలు చేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కోల్ స్టోరేజ్, గోదాం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. చేప పిల్లల పెంపకం పై జిల్లాలోని 67 సంఘాలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో కావాల్సిన చెక్ డ్యాముల ప్రతి పాదనలు పంపించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే 163 జంగాలపల్లి నుండి పసర ఫోర్ లైన్ పనులు ప్రారంభించాలని, జలగలంచ, కృష్ణాపురం, టేకులగూడెం బ్రిడ్జిల నిర్మాణం ప్రపోజల్స్ సమర్పించాలన్నారు. ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తుల పరిశీలనలో రాష్ట్రంలో జిల్లాను 3వ స్థానంలో నిలిపినందుకు జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో జిల్లాను నాల్గవ స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారుల కృషిని అభినందించారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారుల సాంకేతిక సమస్యలను అధిగమించి పనులను జాప్యం చేయకుండా పూర్తి చేయాలని అన్నారు.విద్యుత్ అధికారులు తమ సిబ్బంది ని ప్రతి గ్రామంలోని సమస్యపై ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఆర్ అండ్ బి కి సంబంధించి పనులను టెండర్ పూర్తి చేసి పనులు మొదలయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో తండాల కు అవసరమైన చోట ప్రజలకు ఇబ్బందులకు గురి కాకుండా చిన్న చిన్న రిపేర్లు ఉంటే అత్యవసర పనులకు వాటిని సరిచేసి పనులను పూర్తి చేయాలని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే నియోజకవర్గంలో పలు సమస్యలను దిశ కమిటీ ఛైర్మన్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికా రులు గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లాలో కొత్త అభివృద్ధి కార్యక్రమాల పనులను త్వరితగతిగా ప్రారంభించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని పలు శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగాలని అధికారులను సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, డిఎస్పి రవీందర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ఏకైక లక్ష్యం



తొర్రూరు నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో ని చెర్లపాలెం గ్రామంలో గ్రామీణ రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన భారీ ప్రణాళికలో భాగంగా( పి ఎం జి ఎస్) ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద ఆమోదమైన వంతెన నిర్మాణాలకు గురువారం చెర్లపాలెం గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గం మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి వరంగల్ మెంబర్ అఫ్ పార్లమెంట్ (ఎంపీ) కడియం కావ్య శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని. దానిలో భాగంగానే చెర్లపాలెం సహా పరిసర గ్రామాల ప్రయాణ ఇబ్బందుల దృష్ట్యా ఈ వంతెనలతో శాశ్వతంగా పరిష్కారమవుతాయి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారూ, తొర్రూరు మండలంలోని మూడు కీలక రహదారులపై వంతెనలు నిర్మించేందుకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. గోపాలగిరి – చెర్లపాలెం అంచనా వ్యయం:₹2.37 కోట్లువర్షాకాలంలో రహదారి తెగిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ప్రతి సంవత్సరం గురవుతున్నారని. ఈ వంతెనతో గోపాలగిరి, చర్లపాలెం గ్రామాలకు ప్రజలకు ప్రయాణించడానికి సౌకర్యార్థం అవుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా తొర్రురు పిడబ్ల్యుడి రోడ్ (వయా చెర్లపాలెం) గ్రామానికి అంచనా వ్యయం:₹2.50 కోట్లు చెర్లపాలెం–తొర్రూరు రాకపోకలు సులభం అవుతుందని. చదువులకు,



### గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎంపీ కడియం కావ్య , ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి శంకుస్థాపన



వ్యవసాయానికి, అత్యవసర సేవలకు ఇది దోహదపడుతుందన్నారు. బంగారు చెలిమి తండా – అమర్సింగ్ తండా (వయా సూర్య తండా, కర్రె శంకర్ తండా అంచనా వ్యయం:₹4.45 కోట్లు దూర ప్రాంతాల్లో ఉన్న గిరిజన తండాల మధ్య అనుసంధానాన్ని పెంచే కీలక వంతెన ఇది. గిరిజన కుటుంబాల కల సహకారమైందన్నారు .అభివృద్ధి పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి కట్టుబడి ఉందని ఆమె తెలిపారు. వివిధ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో ప్రజల్లో హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు గ్రామ ప్రజలను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంతెన నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలపై ఎలాంటి రాజీ లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తొర్రూరు మండల చరిత్రలో ఇంత భారీ స్థాయిలో వంతెనల నిర్మాణం మొదటిసారిగా ప్రారంభించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నియోజకవర్గ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, పార్టీ శ్రేణులు, తదితరులు, పాల్గొన్నారు.

---

# సవాల్ స్వీకరించి

### గన్ మెన్లు లేకుండా హనుమకొండ బస్టాండ్ కు ఎమ్మెల్యే నాయిని చిరు వ్యాపారులను ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే



హనుమకొండ, నవంబర్ 20, మేజర్ న్యూస్: బీఆర్ ఎస్ నేతలు విసిరిన సవాల్ ను స్వీకరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం గన్ మెన్లు లేకుండా ఒంటరిగా హనుమ కొండ బస్టాండ్ ను సందర్శించారు. బస్ స్టేషన్ ఆవరణలోని చిరు వ్యాపారులను పలకరించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి అంశాల పై నేరుగా వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజల పక్షాన నిలబడ్డానే కాని హంగు అర్భాటాలకు ముందు వరుసలో లేనని పేర్కొన్నారు. రాజకీయాల్లో దిగజారుడు పనులతో రాజకీయాలను భ్రష్టు పట్టించిన రాజయ్య కూడా తన పనితనాన్ని విమర్శిస్తుండటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే మనందరి లక్ష్యం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 20, మేజర్ న్యూస్: డ్రగ్స్ రహిత సమాజమే మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణకై చేపట్టిన చర్యల్లో భాగంగా, మత్తు పదార్థాల వినియోగించే వారితో పాటు, వీటిని విక్రయాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు, అలాగే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని తెలిపే విధంగా డ్రగ్స్ కంట్రోల్ టీం అధ్వర్యంలో రూపొందించిన ప్రచార గొడ పత్రికలను వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులతో కలసి కమిషనరేట్ కార్యాలయములో అవిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, యువత భవితవ్యాన్ని కాపాడుకోవడం మనందరి ప్రధాన కర్తవ్యమని, మత్తు పదార్థాల నియంత్రణలో ప్రజలు సైతం పరోక్షంగా తమ వంతు సహకారాన్ని అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఇందుకోసం ఎవరైన మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగాలకు పాల్పడితే తక్షణమే 8712584473, 8712685299 నంబర్లకు సమచారం అందించి డ్రగ్స్ రహిత సమాజంకై మీరు భాగస్వాములు కావాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిపిపి రవి, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి, ఆర్.ఐ శివకేశవులు, ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్.ఎస్.ఐలు పూర్ణచందర్ రెడ్డి, మనోజ్ రెడ్డి,నాగ రాజు, ర్యాపిడో సంస్థ ప్రతినిధులు దర్గారావు,సందీప్ పాల్గోన్నారు.

# ప్రజలకు స్పీడ్ జస్టిస్ అందించే లా పోలీస్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలి

### రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలకు స్పీడ్ జస్టిస్ అందించేలా పోలీస్ యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు.జనవరి 2025 నుండి సెప్టెంబర్ వరకు జరిగిన నేర పరిణామాలపై రాష్ట్ర స్థాయి క్రైమ్ రివ్యూ సమావేశం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యం లో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు.ఈ సమావేశం లో రాష్ట్రవ్యాప్తంగా నేర గణాంకాలు,ముఖ్య కేసుల దర్యాప్తు పురోగతి,శాంతి భద్రతా చర్యలు,మహిళలు శిశువుల భద్రత,సైబర్ నేరాల అదుపు కోసం చేపడుతున్న చర్యలుపలు అంశాలపై విస్తృత సమీక్ష చేపట్టారు.మహబూబాబాద్ జిల్లా తరపున జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సమావేశంలో పాల్గొని జిల్లా నేర ధోరణులు, పెండింగ్ కేసుల స్థితి,ముఖ్య విచారణల పురోగతి,నేర నియంత్రణకు అమలు చేస్తున్న ప్రత్యేక చర్యల వివరాలు డీజీపీ కి సమర్పించారు.డీజీపీ సమావేశంలో మాట్లాడుతూ అన్ని జిల్లాల దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచాలన్నారు. ప్రజల భద్రత మరియు నేర నియంత్రణలో రాజీ లేనితనంతో పనిచేస్తూ, జిల్లాలో ఎలాంటి నేరాలకు అవకాశం ఇవ్వకుండా క్రమశిక్షణాత్మక చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు.ఈ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు వర్టికల్ డీఎస్పీ మోహన్,డీసీఅర్బీ ఇన్స్పెక్టర్ ఉపేందర్ పాల్గొన్నారు.



## కేజీబీవీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్



కాటారం, నవంబర్ 20, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్లు, స్టోర్ రూమ్లను తనిఖీ చేసి పరిశీలించారు. ఉపాధ్యాయుల, సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరును పరిశీలించి స్ట్రెంత్ పెరిగేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికలతో మాట్లాడి పాఠశాలలో మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి షేగీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# బాలలు భయాన్ని వీడి ప్రశ్నించడం నేర్చుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, నవంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: బాలలు భయాన్ని వీడి ప్రశ్నించడం నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. గురువారంఅంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ యూనిట్, డాన్బాస్కో ఎన్.జీ.ఓ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాకథాన్ ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కాశీబుగ్గ నుండి ఓ సిటీ గ్రౌండ్స్ వరకు జరిగిన ర్యాలీలో పాఠశాలలు, బాలల సంరక్షణ సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఓ సిటీ గ్రౌండ్స్ లో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి నుండి బయట పడాలంటే వారి భయాన్ని వదిలి గొంతెత్తి ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. అంతేకాక ప్రతీ పిల్లవాడు ఆరోగ్య కరమైన, ఆహ్లాద కరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. బాలలు వారి హక్కుల పట్ల అవగాహన కలిగి ఉంటూనే బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పాఠశాలల్లో వారు ఎదుర్కుంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు అందుబాటులో ఉన్న పిర్యాదుల పెట్టెలను ఉపయోగించు కోవాలని కోరారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మాట్లాడుతూ బాలలు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా బాలల సంరక్షణ యూనిట్లు, చైల్ వెల్ఫేర్ కమిటీలు పనిచేస్తున్నాయని తెలిపారు. అత్యవసర సహాయం కోసం 1098 కు ఫోన్ చేసి సంప్రదించి వారి సమస్యలకు పరిష్కారాన్ని పొందాలని కోరారు. ఉత్తమ ప్రతిభ కరబర్చిన వారికి కలెక్టర్, ఆదనవు కలెక్టర్ లు బహుమతులు



అందజేశారు.కార్యక్రమంలోజిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి సాంబశివరావు, జిల్లా యువజన, క్రీడాల అధికారి అనిల్, జిల్లా బాలల సంక్షేమ అధికారి ఉమా, చైల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వసుధ, సభ్యులు మధు, షాహెదా, సుజాత, మండల విద్యా అధికారి వెంకటేశ్వర రావు, చైల్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ కల్పన,డాన్బాస్కో ఎన్. జీ. ఓ కోఆర్డినేటర్ సంతోష్, షేర్ ఎన్. జీ. ఓ కోఆర్డినేటర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలి

### ప్రతి విద్యార్థికి పాఠ్యాంశం అర్థమయ్యే విధంగా బోధన సాగాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హసన్ పర్తి మండలం కోమటిపల్లి, చింతగట్టు లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్



హసన్ పర్తి, నవంబర్ 20 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం కోమటి పల్లి లోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, చింతగట్టులోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ముందుగా కోమటిపల్లి లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ప్రతిరోజు ఎంతమంది చిన్నారులు కేంద్రానికి వస్తుంటారని అంగన్వాడీ టీచర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఒకటి నుండి ఐదో తరగతి వరకు ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ఎలా చదువుతున్నారు, ఆంగ్ల భాషలో బోధిస్తున్నారా అని ఉపాధ్యాయులను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులతో ఆంగ్లంలోని పాఠ్యాంశాన్ని చదివించి దాని అర్థం తెలుసా అని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. ఆంగ్ల పాఠాన్ని ఉపాధ్యాయురాలు చెబుతుండగా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా చింతగట్టులోని ప్రాథమిక పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, ఏ తరగతిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో రోజు ఎంతమంది విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారని, ఆంగ్లంలో విద్యార్థులకు చదవడం రాయడం వచ్చా అని, అందరికీ యూనిఫామ్స్ ఇచ్చారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను గణిత టేబుల్స్ గురించి అడిగారు. ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. గదిలో పాఠ్యాంశాన్ని బోధిస్తున్న ఉపాధ్యాయుడితో విద్యార్థులకు ఏ మాధ్యమంలో పాఠ్యాంశాన్ని బోధిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల నమోదు చేస్తున్నారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పాఠ్యాంశం అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశం చెప్పే ముందు ఉపాధ్యాయులు ముందస్తుగా సన్నద్ధం కావాలన్నారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో మాట్లాడాలని, పాఠ్యాంశాలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకోవాలన్నారు. పాఠ్యాంశంలోని ప్రతి వాక్యం అర్థం విద్యార్థులకు తెలిసి ఉండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు సబ్జెక్టులను మెరుగైన బోధనతో పాఠ్యాంశాలను



అర్థవంతంగా వివరించాలని సూచించారు.

విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను పరిశీలించిన కలెక్టర్..

చింతగట్టులోని ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులకు భోజనాన్ని వండారని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతుందా అని వంట నిర్వాహకులు ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈరోజు మెనూ ప్రకారం ఏం వండారు అని భోజన పదార్థాలను తనిఖీ చేశారు. డైనింగ్ హాల్ ను కలెక్టర్ పరిశీలించారు.

జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్..

చింతగట్టు క్యాంపు సమీపంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. రవాణా శాఖ కార్యాలయం కోసం భూమిని కేటాయించాలని ఆ శాఖ అధికారులు కోరగా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట హసన్ పర్తి తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని



వరంగల్, నవంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి,పంచాయతీ రాజ్ డైరెక్టర్, ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీ అధికారులతో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు.విడియో కాన్ఫరెన్స్ లోవరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,డి సిపి అంకిత్ కుమార్,అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, జెడ్పి సీఈఓ ఇంచార్జ్ డి ఆర్ డి ఓరాంరెడ్డి, డిఆర్ఓ విజయ లక్ష్మీ, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ ఉమారాణి, డిపిఓ కల్పన తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం



వరంగల్, నవంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: 2002 సంవత్సరంలో నమోదైన ఓటర్ల జాబితాను ప్రస్తుతం 2025 ఉన్న ఓటర్లతో పాటు వారి సంతానంలో ఉన్న ఓటర్లను స్పెషల్ ఎంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ )లో సరిపోల్చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆర్డీవోలు, ఈఆర్వోలు, అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా కొత్త ఓటర్లను నమోదు చేయడం, చనిపోయిన ఓటర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించడం, ఓటర్ల జాబితాలో ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేయడం జరుగుతుందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సజావుగా సాగాలంటే బూత్ లెవెల్ అధికారులతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించే బూత్ లెవెల్ ఏజెంట్ల ఆవశ్యకత ఉందన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ల నిర్ణీత జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులు అందజేయాలని కోరారు. సమావేశంలో జెడ్పి సీఈఓ రామీ రెడ్డి, డిపిఓ కల్పన, ఎలక్షన్ డిటి రంజిత్ కుమార్, వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, కాంగ్రెస్ నుండి తక్కల్లపల్లి రవీందర్ రావు , టిడిపి కె శ్యామ్, బిజెపినుండి బి హరి శంకర్, వైఎస్ఆర్సిపి ఎన్ రజినీకాంత్, డీఎస్పీ జె అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

# త్వరగా పూర్తి చేసుకోవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హసన్ పర్తి , నవంబర్ 20 ,మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం చింతగట్టు లో జనగాని సంధ్యారాణి, రాజ్యలక్ష్మి అనే లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు తుది దశ కు చేరుకోగా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరికృష్ణ, తహసిల్దార్ కిరణ్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని



భూపాలపల్లి సూర్య, ప్రతినిధి నవంబర్ 20 మేజర్ న్యూస్: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు.గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి.జి.పి. శివధర్ రెడ్డి,పంచాయతీ రాజ్ డైరెక్టర్ శ్రీజన ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీ అధికారులతో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతల్లో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు స్థానిక సంస్థలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున దానికి అనుగుణంగా మండలాల వారిగా పూర్తి కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో శాంతి భద్రతలు, సిబ్బంది కేటాయింపు తదితర అంశాలపై ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ కరే అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ శ్రీలత, డిఆర్డిఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

**ప్రతి నెల పరకాల లో కనీసం 50, కమలాపూర్ లో 15 ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ, నవంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను పెంచాలని, సిజేరియన్లను తగ్గించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు ను డీఎంహెచ్ వో డాక్టర్ అప్పయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ 12వారాలలోపు ప్రతి గర్భిణీ వివరాలను ఏఎన్ఎం లు నమోదు చేయాలన్నారు. గర్భిణీలకు తప్పనిసరిగా నాలుగుసార్లు చెకప్ కు వచ్చేలా ఏఎన్ఎంలు, ఆశా లు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు ఎక్కువగా జరిగేవిధంగా వైద్యాధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు పెరగాలన్నారు. పరకాలలో ప్రతి నెలా కనీసం 50 ప్రసవాలు, కమలాపూర్ లో 15 ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీల నమోదు ,వారి చెకప్ లు తక్కువ నమెదు తక్కువ గా ఉన్న పీహెచ్సీ ల వైద్యాధికారులను అందుకు కారణాలు అడిగి తెలుసుకుని వాటిని అధిగమించి లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో 1,98,000 టీబీ వచ్చే అవకాశం ఉన్న ఎనిమిది రకముల ప్రజలకు గాను కు గాను 1,17,000 స్క్రీనింగ్ చేయడంతో పాటు 432 పోషణ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలుపగా వీలైనంత



త్వరగా అందర్నీ స్క్రీనింగ్ చేసి ఎక్స్రే పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ప్రసూతిఆస్పత్రి, పరకాల,కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాలు , పి హెచ్ సి లు సమన్వయం తో పనిచేయాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్ లు ఎక్కువగా అవుతున్న ఆసుపత్రిల లో సీ సెక్షన్ ఆడిట్ నిర్వహించాలన్నారు. పోషణ లోపం ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైనచికిత్స అందించడంతోపాటు తల్లిదండ్రులకు పోషకాహారం సంబంధించిన సూచనలు తెలియజేయాలన్నారు సమావేశంలో హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, అదనపు డీఎంహెచ్ వో డాక్టర్ మదన్ మోహన్ రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ గౌతమ్ చౌహాన్, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, టీబీ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్తేదార్ అహ్మద్, మంజుల, డెమో అశోక్ రెడ్డి, పీహెచ్సీ ల వైద్యాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కగార్ ఎన్‌కౌంటర్ లపై న్యాయ విచారణ జరపాలి

## సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

## ములుగు జిల్లాలోకి ప్రవేశించిన సీపీఐ బస్సు జాత




ములుగు, నవంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య : కగార్ ఆపరేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న మావోయిస్టుల ఎన్ కౌంటర్ లన్నింటిపైనా న్యాయ విచారణ జరిపించాలని, సుప్రీం కోర్టు ఈ విషయాన్ని సుమోటోగా వీకరించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మావోయిస్టులు సైతం తమ పంథా మార్చుకొని సమాజంలో కమ్యూనిష్టులతో కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బస్సు జాత గురువారం ములుగు జిల్లాలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అధ్యక్షతన స్థానిక బస్టాండ్ సెంటర్ లో నిర్వహించిన సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ తో కలిసి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. కగార్ ఎన్ కౌంటర్ లపై అనేక అనుమానాలు ఉన్నాయని, మావోయిస్టుల ఎన్ కౌంటర్ లను సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులను కోర్టుకు సరెండర్ చేయకుండా టెర్రరిస్టుల మాదిరిగా కేంద్ర ప్రభుత్వం భావించడం సరికాదన్నారు. అలాగే మావోయిస్టులు కూడా పునరాలోచన చేయాలని, తమ పంథాను మార్చుకోవాలని కోరారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధ్యం కాదని, ఇప్పటికే కొందరు బయటికి వచ్చారని, మిగిలిన వారు కూడా తమ పంథాను మార్చుకొని కమ్యూనిస్టులతో కలిసి రావాలని కోరారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం నరహంతక పాలన సాగిస్తోందని, కేవలం కార్పొరేట్, పెట్టుబడిదారీ శక్తుల కోసమే పని చేస్తుందని ఆరోపించారు. ఇటీవల ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసీకి చెందిన రూ.33వేల కోట్లను ఆదానీ గ్రూపులో పెట్టుబడి పెట్టడమే ఇందుకు నిదర్శనమని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమాన్ని విస్మరించి పాలన చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడేందుకు వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు బలపడాలని పిలుపునిచ్చారు. అందుకోసం కమ్యూనిస్టులతో మావోయిస్టులు కూడా కలిసి రావాలని కోరారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు అఖిలపక్ష పార్టీలను ముఖ్యమంత్రి డిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇందుకు బాధ్యత వహించాలని, కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ మాట్లాడుతూ వచ్చే డిసెంబర్ 26 నాటికి సీపీఐ ఆవిర్భవించి వందేళ్ల పూర్తి అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ బస్సు జాతాలను నిర్వహిస్తుందని, ఆ రోజున ఖమ్మంలో జరిగే వందేళ్ల సభకు వేలాదిగా తరలి రావాలని ప్రజలను కోరారు. గడిచిన వందేళ్ల కాలంలో సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందని, దున్నే వాడికి భూమి కావాలని, కార్మిక, రైతాంగ, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిందని



చెప్పారు. మారిన కాలంలో బూర్జువా పార్టీలు నోట్లతో ఓట్లు కొనుగోలు చేస్తూ గద్దె నెక్కుతున్నాయని, ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండా సీపీఐ చట్ట సభలలో, బయటా తన గొంతు వినిపిస్తూ పేదల పక్షాన నిలిచిందన్నారు. రానున్న రోజుల్లో ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకమై ఈ బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి.అంజాద్ పాషా, ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల కార్యదుల్యు ముత్యాల రాజు, బండి నరసయ్య, వాడి సారయ్య, బండారి శ్రీనివాస్, నాయకులు బోడ రమేష్, గుంజ శ్రీనివాస్, మంకిడి కృష్ణ, నటరాజ్, తోట సంపత్, మహేందర్, తిరుపతి, సామల రామా, పోరెడ్డి ప్రమీల, లింగమూర్తి, కుమ్మరి సాగర్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ మార్కెట్లో రైతులకు ఊరట



నెక్కొండ నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ వ్యవసాయ మార్కెట్లో సరుకులు విక్రయించేందుకు వచ్చిన రైతులకు మరో సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ధాన్యం విక్రయించడానికి వచ్చిన రైతులకు తేమశాతం ఎక్కువగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. తేమశాతం తగ్గించేందుకు ప్యాడి డ్రయర్ మార్కెట్లో అందుబాటులోకి తెచ్చామని నెక్కొండ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి కృష్ణ మీనన్ తెలిపారు. గురువారం లాంఛనంగా ఈ యంత్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయుల సస్పెండ్

రాయపర్తి, నవంబర్ 20(మేజర్ న్యూస్ సూర్య): విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు ను సస్పెండ్ చేస్తూ డిఈఓ రంగయ్య నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు జగన్మోహన్,ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు విధి నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో విద్యార్థుల తల్లిదండ్రుల పిర్యాదు మేరకు ఇటివల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, కాంప్లెక్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి పాఠశాలను పలుమార్లు సందర్శించి విచారణ చేపట్టారు ఇట్టి నివేదికను జిల్లా అధికారులకు పంపించడంతో విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ గురువారం డీఈఓ రంగయ్య నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు.

# ముసాయిదా విత్తన బిల్లు పై అవగాహన సదస్సు

## తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రేగొండలో సమావేశం

రేగొండ, నవంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ముసాయిదా విత్తన బిల్లు 2025 పై అవగాహన సదస్సును తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా. ఎ. విజయ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త విత్తన బిల్లులో పొందుపరిచిన ముఖ్య అంశాలు, చట్టంలోని విభిన్న అధ్యాయాలు, ప్రతిపాదించిన సవరణలు, మార్పులు వంటి విషయాలను పాల్గొన్న వారికి స్పష్టంగా వివరించారు. కొత్త బిల్లుకు సంబంధించిన అంశాలను స్లైడ్ ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. కొత్త ముసాయిదా బిల్లుతో రైతులు, విత్తన ఉత్పత్తిదారులు,





కూరగాయ నర్సరీ పెంపకం దారులు, విత్తన సంస్థలు సహా వ్యవసాయ రంగంలోని అన్ని భాగస్వాములకు కలిగే లాభనష్టాలపై చర్చించి, తమ తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేయాలని కోరారు. ఈ సదస్సులో భూపాలపల్లి, ములుగు జిల్లాల వ్యవసాయ అభివృద్ధి అధికారులు రమేష్, అవినాష్, రేగొండ మండల వ్యవసాయాధికారి వాసుదేవరెడ్డి, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. వెంకట రాజకుమార్, డా. విశ్వతేజ, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ శాస్త్రవేత్త డా.ప్రశాంత్, భూపాలపల్లి, ములుగు జిల్లాల ఉద్యానవన శాఖ అధికారులు సునీల్, శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణాధికారులు ప్రవళిక, మాళవిక, విత్తన ధృవీకరణ అధికారులు, విత్తన సంస్థల ప్రతినిధులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులు, రైతులు, విత్తన నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్

తాడ్వాయి నవంబర్ 20మేజర్ న్యూస్ సూర్య : పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంలేకుండా ఉండాలని పాఠశాల పచ్చదనంతో ఉన్నపుడే ఆహ్లాదకరంగా ఉంటుంది. పిల్లలకు ఇంటిని మరి పించేలా పాఠశాల పరిసరాలు ఉండాలని అన్నీ పాఠశాలలు కేజీబీవీ ఆదర్శముగా తీసుకొవలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కేజిబివి స్పెషల్ ఆఫీసర్ పుష్పనీల ,ఉపాధ్యాయులు సుజాత,శ్రీలత,సంజీవరాణి, మంజుల, నాగమ్మ ,పారహన, సౌజన్య, సంధ్య, వర్కర్స్ ఎల్లమ్మ, విజయ, సమ్మక్క విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# స్ఫూర్తి దాయకం



జిల్లా అధికారులుగా గర్వ పడుతున్నాం

జిల్లా కి జల పురస్కారం అందిన నేపథ్యంలో సంబరాలు చేసుకున్న వివిధ శాఖల అధికారులు

కలెక్టర్, అదనపు కలెక్టర్ ని సన్మానించిన అధికారులు

సమిష్టి కృషే కారణం : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాకి రాష్ట్ర, కేంద్ర స్థాయి లో వివిద అంశాల్లో పలు అవార్డుల వస్తున్న నేపథ్యంలో గురువారం అన్ని శాఖల అధికారులు కలెక్టరెట్ లో సంబరాలు చేసుకున్నారు. జల సంరక్షణ లో భాగం గా మన జిల్లా మన నీరు అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి జిల్లా, మండల, గ్రామ స్థాయి కార్యాలయల్లో ఇంకుడు గుంత లను నిర్మించిజిల్లా కి జల శక్తి పురస్కారం వచ్చేలా కృషి చేసి కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు తీసుకున్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు గురువారం ఘనంగా సన్మానించారు . కలెక్టర్ చేత కేక్ కట్ చేపించి తమ సంతోషాన్ని, అభిప్రాయలను పంచుకున్నారు . ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ జిల్లా లో పని





చేస్తున్నందుకు మాకు గర్వం గా ఉందని, మీరు మాకు స్ఫూర్తి దాయకమని కలెక్టర్ ను కొనియాడారు. విధి నిర్వహణలో భాగం గా చాలా జిల్లాల్లో పని చేసినప్పటికి ఈ జిల్లా లో విధి నిర్వహణ భయం తో కాకుండా.. స్వేచ్ఛ వాతావరణం లో నిబద్దత తో, బాధ్యతయుతం గా చేసేందుకు కలెక్టర్ ఇస్తున్న సహకారం మర్చిపోలేమని అధికారులు తమ అభిప్రాయన్ని తెలిపారు. జిల్లా కి వచ్చే ప్రతి అవార్డు లో అన్ని శాఖల అధికారుల కృషి ఉంటుందని, జిల్లా ను అన్ని అంశాల్లో రాష్ట్ర స్థాయి లో ముందంజ లో ఉంచేందుకు ఎల్లప్పుడూ అందరూ సమిష్టి గా కృషి చేయాలనీ కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. సంబరాల్లో డి ఆర్డీ ఓ వసంత, కలెక్టరెట్ ఏ ఓ శ్రీకాంత్, సీపీఓ,జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్, వైద్య, ఆరోగ్య శాఖ ,అన్ని సంక్షేమ శాఖల అధికారులు, ఈ డి, ఎస్సీ కార్పొరేషన్, ఆర్టీసీడి ఎం, హ్యాండ్లూమ్ శాఖ తదితర శాఖ లకు చెంది న అధికారులు పాల్గొన్నారు



## పక్కాగా విజయోస్తు 2.0

వంద శాతం హాజరు ఉండాలి

స్కూల్ విజిట్ చేయండి

దిక్సూచి పీరియడ్ తప్పనిసరిగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, నవంబర్ 20, మేజర్ న్యూస్ : అదనపు కలెక్టర్, జిల్లా విద్య శాఖ అధికారి పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ఉన్నత పాఠశాలల హెడ్మాస్టర్లు, అన్ని రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ల, సి ఆర్ పి లు ఎంఐఎస్ కోఆర్డినేటర్ల తో పలు అంశాల మీద రివ్యూ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ ఉపాధ్యాయులకు విద్యా ర్థులకు 100 శాతం హాజరు నమోదయ్యేలాగా చర్యలు తీసుకోవాల న్నారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించరాదని, ఎక్కువ ఆబ్సెంటిజం కలిగిన మండలాలకు పాఠశాలల పై చర్యలు ఉంటాయా న్నారు. యు డేస్ ప్లస్ పోర్టల్ లో పాఠశాల వసతుల సమాచారం ఉపాధ్యా యుల సమాచారం, విద్యార్థుల సమాచారంను తప్పనిసరిగా పూర్తి చేయల న్నారు. అపార్ ఐడీలను కూడా 100 శాతం పూర్తి అయ్యేలాగా చూడలని, మండల విద్యాశాఖ అధికారులు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు వారి పరిధి లోని పాఠశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో వివరాలను నమోదు చేయవలన్నారు.నవంబర్ నెలలో పర్యవేక్ష ణ మెరుగుపడినప్పటికీ ఇంకా మెరుగుపడవలసిన అవసరం ఉన్నదని, ఇంతవరకు ఏ ఒక్క అధికారి కూడా విజిట్ చేయని పాఠశాలలను గుర్తించి తక్షణమే ఆయా పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారులు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు విజిట్ చేయాలన్నారు.ఎస్ఏ వన్ పరీక్ష ఫలితాలను పరిశీలించి ఏ ఏ సబ్జెక్టులలో అయితే విద్యార్థులు వెనుకబడి ఉన్నారో పాఠశాల స్థాయిలో మండల స్థాయిలో వారిని గుర్తించి మండల స్థాయి రివ్యూలు నిర్వహించుకోవాలన్నారు.ఆయా విద్యార్థులు ఆయా సబ్జెక్టులలో మంచి గ్రేడ్ సాధించడానికి ప్రణాళికలు రచించుకోవాలని, నేటి నుంచి జరగబోయే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఉపాధ్యాయులు ఎస్ఏ వన్ పరీక్షల ఫలితాల పైన చర్చలు జరిపే విధంగా అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. అందరు ప్రధానోపాధ్యా యులు స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కార్యక్రమం ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిం చుకోవాలన్నారు.పాఠశాలకు వచ్చే ప్రతి గ్రాంటును సమ ర్ధవంతంగా విని యోగించుకోవాలని దిక్సూచి కార్యక్రమంలో భాగంగా అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య కార్డులను అందించే కార్యక్రమం పూర్తి కావచ్చిందని, ఇంకా మిగిలి ఉన్న రెసిడెన్షియల్ పాఠశా లలు వెంటనే ఆరోగ్య పరీక్షలను నిర్వహించుటకు తగిన చర్యలు తీసుకో వాలని కలెక్టర్ సూచించారు. రివ్యూ మీటింగ్ లో ఏడి సత్యప్రసాద్, ఏ ఎం ఓ శ్రీనివాస్, జిసిడిఓ గౌసియా బేగం, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి



కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి


హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హసన్ పర్తి మండలం జయగిరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

హసన్ పర్తి, నవంబర్ 20 ,మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరిలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎన్ని రోజుల క్రితం ప్రారంభించారని, ఈ కేంద్రానికి ఇప్పటి వరకు ఎంతమంది రైతులు, ఎంత ధాన్యాన్ని తీసుకువచ్చారని, ఇంకా ఎంత ధాన్యం రానుందనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ అడిగారు. దాన్యం కొనుగోలుకు ఎందుకు ఆలస్యం చేస్తున్నారని నిర్వాహకులను ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. మాయిశ్చర్ మిషన్ ద్వారా ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించారు. అధికారులు ట్యాబ్ లో రైతుల వివరాలను నమోదు చేయగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలును మరింత వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ఆన్లైన్లో ఎంట్రీ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయొద్దని అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాల రిపోర్టును ప్రతిరోజు అందజేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, స్థానిక తహసిల్దార్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను అభినందించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి



వరంగల్, నవంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి– 2 లో వరంగల్ జిల్లా కు మొదటి స్థానం దక్కిన నేపథ్యం లో డిల్లీ లో నిర్వహించిన కార్యక్రమం లో అవార్డు తో పాటు రూ. కోటి దక్కించుకొని అవార్డు స్వీకరించిన తరుణం లో గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను అభినందించి శుభాకాంక్షలు తెలి పారు. జిల్లాలో జల సంరక్షణ చర్యలను విజయవంతం గా చేపట్టి రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చారని ప్రశంసించారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం



**సహకార వ్యవస్థతోనే అభివృద్ధి సాధ్యం**

**వ్యవసాయంపైనే దేశ ఆర్థిక పరిస్థితి**

**పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి**

**ఘనంగా ఊకల్ ఎఫ్ఏసీఎస్ 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు**

**ఊకల్ సొసైటీ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే,కలెక్టర్**



గీసుగొండ నవంబర్ 20 మేజర్ న్యూస్(సూర్య): ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని ఊకల్ ఎఫ్ఏసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.గురువారం సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాల ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే,కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనకు మనం అభివృద్ధి చేసుకునే వ్యవస్థ సహకార వ్యవస్థ అని,వ్యవసాయ రంగానికి సహకార వ్యవస్థ చాలా అవసరమన్నారు.ఆధునిక వ్యవసాయ యంత్రాలను అందించడం, రైతులకు సాగు విధానం,ఆధునిక వ్యవసాయం,తదితరా అంశాలకు సహకార సంఘాలు తోడ్పడతాయన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని,ప్రభుత్వ సహకార సంఘాలు బలోపేతం చేసుకోవాలని అన్నారు.ప్రతి ఒక్క కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వం లక్ష్యం అని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.దేశ ఆర్థిక పరిస్థితి వ్యవసాయంపై ఆధారపడి ఉందని అన్నారు.రైతులకు ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్,తదితర సేవలు సొసైటీలో అందుబాటులో ఉన్నాయన్నారు .మహిళల ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడం కోసం పరకాల మహిళా డైరీ ఏర్పాటు చేశామన్నారు.రైతు కుటుంబాలు గౌరవంగా ఉండాలంటే,సహకార సంఘాలు బలోపేతం కావలసి ఉందన్నారు.అలాగే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని,చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి,తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్,సొసైటీ చైర్మన్ బొమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళా ఒక పారిశ్రామిక వేత్త గా ఎదగాలి



**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి**

**ఉత్పత్తి చేయండి..మార్కెటింగ్ కి సహకరిస్తాం**

**ఆదర్శ జిల్లాగా మారెందుకు కృషి చేద్దాం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 20, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం కింద ఫుడ్ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు స్వయం సహాయక సంఘాల సభ్యులు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా ను రాష్ట్ర స్థాయిలో ఆదర్శ జిల్లా గా మార్చేందుకు సహకరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. గురువారం ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధికరణ పథకం పైన ఏపీఎం, సిసి, మండల సమాఖ్య పాలకవర్గం, జీవనోపాదుల కమిటీ సభ్యులకు కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం మనకు కావలిసినవి ఎక్కడో తయారు చేసిన వాటిని కొనడం కంటే స్థానికం గా తయారు చేసినవి అందులో ను మహిళా సంఘాల సభ్యుల నుండి వచ్చే ఉత్పత్తుల మీద ప్రజలకు ఎక్కువ నమ్మకం ఉంటుందన్నారు.ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ లో ఉన్న ఎస్ హెచ్ సి మహిళలకు మూల ధనం చిన్న పరికరాలు కొనుగోలుకు 40 వేలు వరకు సీడ్ క్యాపిటల్ ఇవ్వడానికి ఈ సంవత్సరం 400 ఎస్ హెచ్ జి మహిళలకు లక్ష్యం ఉందని కానీ ఇంకా ఎక్కువ ఏర్పాటు అయ్యేలా స్వయం సహాయక సభ్యులు ముందుకు రావాలన్నారు .అలాగే వ్యక్తిగతంగా ఆహార పరిశ్రమలు 200 వరకు లక్ష్యం ఉందని, ఇంకా ఎక్కువ చేయాలని, వివిధ రకాల ఉత్పత్తులు నాణ్యమైనవి ఉత్పత్తి చేస్తే మార్కెటింగ్ కల్పిస్తామని తెలిపారు. పరిశ్రమలు వ్యక్తిగతంగా ఏర్పాటు చేసుకుంటే ప్రాజెక్ట్ వ్యయం లో 35 శాతం సబ్సిడీ, 10.00 లక్షల వరకు ప్రాజెక్ట్ వ్యయం పై రుణ అనుసంధాన రాయితీ ఉంటుందని తెలిపారు.జిల్లాలో వివిధ రకాల నాణ్యమైన ఉత్పత్తులు మిల్లెట్ బిస్కెట్స్, స్వీట్లు, పసుపు, కారం, మసాలాలు,చేపలు, మీట్ , సంబంధించి ఆహార ఉత్పత్తులకు సంబంధించి పరిశ్రమలను స్థాపించి ఉత్పత్తి చేశాక వాటి మార్కెటింగ్ కి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు.జిల్లాలో ఎస్ హెచ్ జి సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులు అమ్ముకోవడానికి మహిళా మార్ట్ కూడా ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం లో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**



హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డిఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు ,కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, అధికారులు పాల్గొన్నారు.



# ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 20,మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, ఎన్నికల కమిషన్ అధికారులు మకరంద్, స్త్రీజన, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి శివధర్ రెడ్డి, లు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం డిపిఓ హరిప్రసాద్, జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత




కాటారం, నవంబర్ 20, మేజర్ సూర్య న్యూస్:బాల్యం ఎంతో ముఖ్యమైనదని, బాలల హక్కుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలని కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తిమోతి బాయ్స్ హోంలో జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాటారం సబ్ కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మయాంక్ సింగ్ మాట్లాడుతూ బాలలకు ప్రధానంగా జీవించే, అభివృద్ధిచెందే, రక్షణ పొందే, భాగస్వామ్యపు హక్కులు ఉంటాయని తెలిపారు. ఆపదలో ఉన్న బాలబాలికలు 1098 చైల్ హెల్ప్ లైన్ కు ఫోన్ చేసినట్లయితే వారిని రక్షించడం జరుగుతుందని తెలిపారు. బాలల హక్కులను కాపాడడానికి ప్రత్యేకంగా జిల్లా స్థాయిలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఉందని, పిల్లల భద్రత కొరకు జిల్లా అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తి బాలల హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. ఎవరైనా ఆపదలో ఉన్న బాల బాలికలను గుర్తించినట్లయితే 1098కు ఫోన్ చేసినట్లయితే ఆ బాలలను రక్షిస్తామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా బాల కార్మికులు, అక్రమ శిశువుల దత్తత తదితర




బాలల సమస్యలను అరికట్టడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సీడీపీఓ రాధిక, సూపర్వైజర్, డీసీపీయు సోషల్ వర్కర్ సోషల్ కుమార్, హోం డైరెక్టర్ డేవిడ్ మార్క్, హోం ఇంచార్జ్ హృదయానంద్, అశోక్, బాలబాలికలు పాల్గొన్నారు.

# తేనెటీగల పెంపకం రైతులకు లాభాదాయకం

## ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య



కాటారం, నవంబర్ 20, మేజర్ సూర్య న్యూస్: తేనెటీగలను పెంపకం రైతులకు లాభాలను అందించడంతోపాటు పకృతి మడగడకు ఎంతో దోహదపడుతుందని కాటారం ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో రైతులకు శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమం ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు, ఏఎంసి చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ తిరుమల మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు తేనెటీగల పెంపకం ద్వారా లాభాదాయం అదనపు వనరుగా ఉంటుందని పేర్కొన్నారు. పెంపకం అయ్యే ఖర్చు ఎన్ బీబీ ద్వారా సబ్సిడీ పొందే అవకాశం ఉంటుందని, ఈ శిక్షణ శిబిరం వారం రోజులపాటు ఉంటుందని, శిక్షణలో పాల్గొనే రైతులకు భోజన వసతి కూడా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సమ్మయ్య, బొక్కల పోసి రెడ్డి, మల్లారెడ్డి, ఆత్మకూరి కుమార్ యాదవ్, పంతకాని మల్లికార్జున్, మారపాక రాజేంద్రప్రసాద్, శిక్షణ నిర్వహకులు సంజన, రఘు, అసిస్టెంట్ డైరెక్టర్ ఎఫ్ ఎం ఐ పి ఎం డాక్టర్ పాయల్, ఎన్ బి బి హెచ్ ఓ జ్యోతి, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# ఇటుక బట్టీల చెంతనే పిల్లలు... బడిబాట పట్టించిన ఉపాధ్యాయులు

నెక్కొండ నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): పొట్టకూటి కోసం రేయింబవళ్లు ఆ తల్లిదండ్రులు ఇటుక బట్టీల్లోనే శ్రమిస్తున్నారు. గ్రామానికి దూరంగా ఉన్న బట్టిలలో అక్కడే తాత్కాలిక నివాసం ఏర్పాట్లు చేసుకొని పని చేసుకుంటున్నారు. దీంతో వారి పిల్లలు కూడా బడి ఈడు వచ్చినప్పటికీ పాఠశాలలకు వెళ్ళలేక తల్లిదండ్రులతోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఈ విషయాన్ని వస్తూపోతున్న సందర్భంలో గుర్తించిన నెక్కొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బట్టీలలో పనిచేస్తున్న తల్లిదండ్రులను కలిసి విద్యార్థులకు నచ్చజెప్పి యజమానుల సహకారంతో వారిని పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రయత్నించి సఫలీకృతులయ్యారు. వివరాలలోకి వెళితే..నెక్కొండ మండల కేంద్రానికి సమీపంలో వాగు పక్క ఇటుక బట్టి కేంద్రంలో ఇటుక తయారు చేసే కూలీల పిల్లలు పాఠశాలలకు వెళ్లలేక ఇటుక బట్టి వద్దనే ఉంటున్నారు . ఈ విషయాన్ని తెలుసుకున్న నెక్కొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. జాన్ నాయక్ తో పాటు





పాఠశాల ఉపాధ్యాయ బృందం అక్కడికి వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను చదివిస్తే ఒనగూరే ప్రయోజనాలను వారికి అర్థమయ్యే రీతిలో వివరించి చెప్పారు. పిల్లలకు చదువు అందిస్తే వారితో పాటు కుటుంబాలు మొత్తం ఎలా వృద్ధిలోకి వస్తాయో ఉదాహరణలతో వివరించారు. దీంతో తమ పిల్లలను బడికి పంపేందుకు తల్లిదండ్రులు అంగీకరించి ముందుకు వచ్చారు. ఇటుక బట్టీలలో పనిచేస్తున్న 10 మంది బడి ఈడు పిల్లలను ఇటుక బట్టి యజమాని రణధీర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో శుక్రవారం చేర్పించారు.. పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఒక జత యూనిఫామ్, పాఠ్య పుస్తకములు వెంటనే అందజేశారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. జాన్ నాయక్, ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి,మాలతి,కుమార్ రెడ్డి, బద్రు, రాజేందర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



రాయపర్తి, నవంబర్ 20(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొండాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గోగుల ఎల్లమ్మ మనుమడు రామసాని రామ్మూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు గురు వారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం,నూనె క్యాన్ ను అందజేశారు. రామ్మూర్తి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లేతాకుల రంగా రెడ్డి, గారే నర్సయ్య, ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్,సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఐత జంపి, గ్రామ పార్టీ అధ్యక్షులు తెరాల యాకయ్య,ఎద్దు రమేష్, కొండా యాకయ్య, రాజరాపు రాజు, చిర్ర శ్రీనివాస్, కనుకుట్ల కొమురయ్య, రసాల రామ్మూర్తి, నరబోయిన సంపత్, కనుకుట్ల సంతోష్, మద్దుల సారయ్య, అంజి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్




ములుగు, నవంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య : జిల్లాలోని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకవోఆలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ సూచించారు. గురువారం ములుగులో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొని పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు, కవులు, గాయ కులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భం గా రవిచందర్ మాట్లాడుతూ.. చిన్నారులు విద్యాభ్యాసంలో రాణించా లని, గ్రంథాలయాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువుతోనే అన్ని వర్గాల ప్రజలు సమన్యాయం పొందొచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సీనియర్ అసిస్టెంట్ ఎస్.నిఖిల్, గ్రంథ పాలకులు బి.సమ్మక్క, రాకేష్, పాఠకులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు

# క్రీడల్లో రాణించాలి




### శివాని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి

### విద్యార్థులకు క్రీడా దుస్తులు బహుకరించిన సుధీర్ రెడ్డి




రాయపర్తి,నవంబర్ 20(మేజర్ న్యూస్ సూర్య): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 15 వేల రూపాయల విలువ గల కబ్బడి స్పోరట్స్ టీషర్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు అంటే తనకు ఎంతో ఇష్టం ఉన్నారు విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు. క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు.గత పది సంవత్సరాలుగా బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.నేటి బాలలే రేపటి పౌరులు అని తెలుపుతూ మీరందరూ మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు.ఇంకా పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తనకు ఈ అవకాశం కల్పించిన పాఠశాల ప్రధానోపాధ్యా యులు కృష్ణమూర్తి,ఇన్చార్జి ప్రధానోపాద్యాయులు ప్రవీణ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పిడి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేందర్ రావు,ఎండీ నయీామ్, గారే బిక్షపతి,మచ్చ రమేష్,బొమ్మెర కళ్యాణ్,ఎండీ ఆఫ్రోజ్, అప్రోజ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

### వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు

### రసవత్తరంగా కొనసాగిన

### పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడటం తో పాటు మనుషుల్లో స్నేహవాన్ని పెంపొందిస్తాయని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అన్నారు. ములుగు ఎస్పి డాక్టర్ శబరిష్ ఐపిఎస్ ఆదేశానుసారం గురువారం వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామ శివారులో గల క్రికెట్ గ్రౌండ్లో పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఎస్సై చల్ల రాజు నిర్వహించారు. జర్నలిస్టులను రెండు టీములుగా విభజించడంతోపాటును పోలీస్ టీమ్ ను సైతం ఏర్పాటుచేసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఆడించారు. ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ రసవత్తరంగా కొనసాగింది. జర్నలిస్టులు క్రికెట్ క్రీడలో అద్భుత ప్రదర్శన నుకనబరిచారు. ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న విషయాన్ని తెలుసుకొని చుట్టుపక్క గ్రామాల ప్రజలు యువత అధిక సంఖ్యలో తరలివచ్చి ఆటను వీక్షించారు. క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులను సెలెక్ట్ చేసి జిల్లాస్థాయికి ఎస్సై చల్ల రాజు ఎంపిక చేశారు. పోలీసు వర్సెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కు నల్లగుంట మరియు లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన యూత్ సభ్యులు తమ వంతు సహాయ సహకారాలను అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్ఐ చల్ల రాజు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నీ ఉద్దేశించి మాట్లాడారు. ములుగు జిల్లా కేంద్రంలో ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఆధ్వర్యంలో పోలీస్ మరియు ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే వెంకటాపూర్ మండల జర్నలిస్టులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని, మ్యాచ్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన జర్నలిస్టులను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో నిర్వహించే ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కి ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు. ఎంపికైన జర్నలిస్టులను త్వరలో జిల్లా కేంద్రంలో నిర్వహించే పెండ్లి క్రికెట్ మ్యాచ్ పంపించినట్లు ఆయన పేర్కొన్నారు వెంకటాపూర్ మండలం జర్నలిస్టులు క్రికెట్ క్రీడలో కనబడుచిన అద్భుత ప్రదర్శనను చూసి జిల్లా స్థాయిలో సైతం అద్భుత ప్రదర్శన కనబరిచి మొదటి బహుమతి సాధించాలని ఆయన జర్నలిస్టులకు సూచించారు.

### కాపేడు సమస్త ఆధ్వర్యంలో 400 వరద బాధిత కుటుంబాలకు

# నిత్యావసర సరుకుల పంపిణీ

వెంకటాపురం నూగూరు నవంబర్ 20 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం కాపేడు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డాన్ బోస్కో సమస్త వారి సహకారంతో వెంకటాపురం వాజేడు మండలాల్లోని వరద ముంపుకు గురైన 400 బాధిత కుటుంబాలకు కాపేడు సంస్థ వారు నిత్యవసర సరుకులు దుప్పట్లు చాప కండవా తదితర వస్తువులు వారి ఆఫీసు ఆవరణంలో పంచిపెట్టారు. ఈ సేవా కార్యక్రమానికి భద్రాచలం నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సేవా కార్యక్రమానికి పోలీస్ శాఖ నుంచి సిఐ ముత్యం రమేష్ ఎస్సై తిరుపతి రావు వారి బృందంతో హాజరయ్యారు. పిసిసి చైర్మన్ మోహన్ రావు చిడం శివ మండల అధ్యక్షుడు హుస్సేను తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు చిడం రవి తదితరులు ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ములుగు జిల్లా ఎఫ్డిఓ , ఎఫ్ ఎస్ ఓ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, పాత్రికేయులు తదితర గౌరవనీయులు, పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు కాపేడు సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో చాలా జరుగుతున్నాయని అభినందించారు. అదేవిధంగా కాపేడు సంస్థ వారు గిరిజనుల పిల్లల చదువుల కోసము వారి చదువు మధ్యలో ఆగిపోకుండా ముందుకు కొనసాగించటానికి కూడా పాటుపడి అభివృద్ధికి ఇంకా మెరుగుగా కృషి చేయగలరని విన్నవించారు. వెంకటాపురం ఎస్సై తిరుపతి రావు మాట్లాడుతూ కాపేడు సంస్థ యొక్క సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలలో చాలా అభివృద్ధి జరుగుతుందని మారుమూల ప్రాంతాలలో వారి యొక్క సేవ అభినందనీయమని కొనియాడారు.కాపేడు సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు మాట్లాడుతూ గిరిజనుల భవిష్యత్తు కోసం పిల్లలను బాగా చదివించి ఒక అడుగు ముందుకు వేయాలని సాంప్రదాయాలు ఆచారాలు పండుగలు మరిచిపోకుండా వాటిని క్రమబద్ధంగా జరుపుకుంటూ వారి ఉనికిని



చాటుకోవాలని తెలియచెప్పారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కూడా కాపేడు సంస్థ మరియు డాన్ బోస్కో సమస్త వారిని సేవ అభినందనీయమని కొనియాడారు. బియ్యం 10 కేజీలు కందిపప్పు కేజీ మైసూర్ పప్పు కేజీ సెనగలు కేజీ గోధుమపిండి రెండు కేజీలు కేజీ టీ పొడర్ ఒక ప్యాకెట్ పసుపు ఒక ప్యాకెట్ కారం ఒక ప్యాకెట్ మసాలాలు మూడు వెరైటీలు చింతపండు ఒంటి సబ్బులు నాలుగు రిన్ సబ్బులు నాలుగు బ్లీచింగ్ పౌడర్ ఒక చాప ఒక బెడ్ షీట్ రగ్గులు దుప్పట్లు, కండువలు బరకం ఒక ఆయిల్ ప్యాకెట్ మొదలగు వస్తువులు 400 వరద బాధిత కుటుంబాలకు డాన్ బోస్కో సంస్థ వారు కాపాడు సంస్థ ఆధ్వర్యంలో సహాయం చేశారు. కార్యక్రమంలో కాపేడు సంస్థ డైరెక్టర్ కోఆర్డినేటర్లు ఆనిమేటర్లు వారి సహాయ సహకారాలు సేవా భావం అభినందనీయమని ప్రజలంతా కొనియాడారు.






## యువతలో నైపుణ్య విలువలు పెంపొందించేందుకు సహకారం

### చల్వాయి టీజీఎస్పీ 5వ బెటాలియన్ కమాండెంట్ సుబ్రమణ్యం వెల్లడి

గోవిందరావుపేట, నవంబర్ 20 (మేజర్ న్యూస్): గ్రామీణ ప్రాంతంలోని యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి వాళ్ల సన్మార్గంలో ప్రయాణించడంతోపాటు ఉన్నత శిఖరాలు చేరుకునేలా నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు తమ సిద్ధంగా ఉన్నామని చల్వాయి గ్రామంలోని టీజీఎస్పి ఐదవ బెటాలియన్ కమాండెంట్ కె సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రజలతో మమేకమై నేరాలు నియంత్రించేందుకు పోలీస్ శాఖ విస్తృతంగా కృషి చేస్తుందని ఇందులో భాగంగానే ఫ్రెండ్లీ పోలీస్ విధానం అమల్లోకి వచ్చిందని తెలిపారు. గతంలో ఆపత్కర పరిస్థితిలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలపై ఆధారపడేవాళ్ళమని కానీ అధికారుల ఆదేశాల మేరకు ఎస్డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసి అత్యవసర సేవలకు ఉపయోగించుకునే





అవకాశం దక్కిందన్నారు వరంగల్లో భారీ వర్షాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న క్రమంలో ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. గ్రామస్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు సైతం బెటాలియన్ సిబ్బంది సిద్దంగా ఉన్నారని, ఆర్మీ పోలీస్ తదితర ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలు సాధించేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఆసక్తి ఉన్న యువకులు బెటాలియన్ లోని గ్రౌండ్ లో ప్రాక్టీస్ చేసుకోవచ్చని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు వారికి అవసరమైన శిక్షణ సైతం అనుభవం నైపుణ్యం ఉన్న తమ సిబ్బందితో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు సాయిబాబా, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా జరపాలి

### విబిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డ్రా దామోదర్



వెంకటాపురం నూగూరు నవంబర్ 20 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలనివిబిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుడ్రా దామోదర్ పిలుపునిచ్చారు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాడ బలిజ సేవా సంఘం సభ్యులందరూ శుక్రవారంఉదయం 9:00 గంటలకు తమ ప్రాంతాల్లో వాడ బలిజ సేవా సంఘం జెండాను ఎగురవేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చారు ప్రతి జిల్లా, ప్రతి మండల కేంద్రం, ప్రతి గ్రామంలో వాడ బలిజ సేవా సంఘం జెండాలు ఎగురవేసి, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుతూ శుభాకాంక్షలు తెలియజేయాలన్నారు

## చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక చేయుత

### రూ.5 వేలు 50 కేజీల బియ్యం వితరణ



గణపురం రూరల్ నవంబర్20 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన చేను మొగిలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మొగిలి చిన్ననాటి స్నేహితులు 1989-90 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూతనందించారు. మొగిలి కుమార్తె సరితకు రూ.5 వేలతోపాటు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. మొగిలి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాళ్ల రంగయ్య నాగపురి శ్రీనివాస్ గౌడ్దుర్గం రవీందర్ గౌడ్ ఎం అన్నపూర్ణ ఝాన్సీతిరుపతిరెడ్డి రాందేవ్కట్టంగూరిరాజగోపాల్ రెడ్డి బొడిగ సదయ్య గౌడ్ ఒల్లాల రాంబాబు గౌడ్ ల్యాదల్లా శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు



నెక్కొండ నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండలం అప్పల రావు పేట గ్రామంలో మాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు రైతుల సౌకర్యార్థం పరస్పర సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్, , జిల్లా కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, అప్పలరావు పేట మాజీ ఉపసర్పంచ్ ఊడుగుల అశోక్ ,బీరం రమేష్ బోళ్ల కుమార్ , రమేష్ ,శీను , శైలేందర్ , యాకయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలి

### ధాన్యం తేమ శాతం వచ్చిన ప్రతి రైతుకు వెంటనే గన్నిబస్తాలు ఇవ్వాలి

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

### మొగుళ్లపల్లి మండలంలో పర్యటన

### ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి, (మొగుళ్ళపల్లి) నవంబర్ 20 మేజర్ న్యూస్: కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతుల నుండి నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని ధాన్యం తేమ శాతం వచ్చిన ప్రతి రైతుకు వెంటనే గన్నిబస్తాలు ఇవ్వాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.గురువారం ఆయన మొగుళ్లపల్లి మండలంలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మొగుళ్లపల్లి అనంగుల తండాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీపీసీ ఇన్చార్జు తప్పనిసరిగా నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, రైతులు తెచ్చే వరికుప్పల తేమశాతాన్ని ప్రతిరోజూ ఖచ్చితంగా పరిశీలించాలని ఆదేశించారు. 17 శాతం



తేమ శాతం వచ్చిన ప్రతి రైతుకు వెంటనే గన్నిబస్తాలు కేటాయించి, ఎలాంటి ఆలస్యం లేకుండా తూకం వేసి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, ఏ విధమైన జాప్యం, నిర్లక్ష్యం సహించబోమని ఆయన హెచ్చరించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి, అందులో క్రింది వివరాలను రోజువారీగా స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. రోజు కేంద్రానికి వచ్చిన రైతుల సంఖ్య సేకరించిన అంచనా ధాన్యం పరిమాణంతేమ శాతం వచ్చిన రైతుల సంఖ్య ఇప్పటివరకు కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం వివరాలు రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు అదేవిధంగా రోజువారీ తేమశాతం నమోదు రిజిస్టర్ క్రమ పద్ధతిగా నిర్వహించాలని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మార్గదర్శకాల ప్రకారం సూచించిన ప్రొఫార్మాలకు అనుగుణంగా రైతుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. రైతులకు జారీ చేసిన సీరియల్ నంబర్ల ప్రకారం ధాన్యం కొనుగోలు జరగాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని ఆయన సూచించారు.తదుపరి కోత జరుగుతున్న పొలాల్లో హార్వెస్టింగ్ జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. కోత సమయంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, యంత్రాల వినియోగంపై సమీక్ష నిర్వహించారు. మండల జిల్లా స్థాయి సమావేశాల్లో జారీ చేసిన మార్గదర్శకాలు, సూచనలను హార్వెస్టర్ యజమానులు ఆపరేటర్లు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తహసీల్దార్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, అలాగే డిసిఓ సిబ్బంది ప్రతిరోజూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా లోపాలు గమనించిన వెంటనే వాటిని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి శ కిరణ్ కుమార్, డిఎం రాములు, చిట్యాల, మొగుళ్లపల్లి తహసీల్దార్లు ఇమామ్ బాషా, సునీత, సివిల్ సప్లైస్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా వేగవంతం పూర్తి చేయాలి

### కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

చిట్యాల, నవంబర్ 20 మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని అందుకు తండ లో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీపీసీ ఇన్చార్జు తప్పనిసరిగా నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, రైతులు తెచ్చే వరి కుప్పల తేమ శాతాన్ని ప్రతి రోజూ పరిశీలించాలని ఆదేశించారు.17% తేమ శాతం వచ్చిన ప్రతి రైతు కు వెంటనే గన్ని బస్తాలు కేటాయించి ఆలస్యం లేకుండా తూకం వేసి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఏ విధమైన జాప్యం, నిర్లక్ష్యం సహించబోమని ఆయన హెచ్చరించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి వివరాలను రోజు వారీగా స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. కొనుగోలు ఎలాంటి ఆలస్యం లేకుండా ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తహశీల్దార్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, డిసిఓ సిబ్బంది ప్రతిరోజూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా లోపాలు గమనించిన వెంటనే వాటిని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, చిట్యాల తహశీల్దార్ ఇమామ్ బాషా షేక్, సివిల్ సప్లైస్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



### భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని

## విజయవంతం చేయాలి

### ములుగు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్



ములుగు, నవంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య :1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడిన సందర్భంగా జరుపుకునే రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ములుగు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్ కోరారు. దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఛైర్మన్ ముంజాల భిక్షపతి అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాట్లాడిన గుగ్గిళ్ళ సాగర్, నవంబర్ 26 భారత దేశానికి ఒక చారిత్రక దినం. ఈ రోజున రాజ్యాంగ రచన పూర్తయ్యి ఆమోదం పొందింది. ప్రజాస్వామ్య బలానికి ప్రతీక అయిన ఈ దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలి అన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యాంబాబు మాదిగ, తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకులు బొమ్మకంటి రమేష్వర్మ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కుమ్మరి సాగర్, ఎంఆర్పిఎస్ ములుగు జిల్లా నాయకులు రొంటాల భిక్షపతి, మరాఠీ అరవింద్, బొచ్చు సమ్మయ్య, చంటి సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం శ్రమించిన ప్రతి కుటుంబానికి
# కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే మురళి నాయక్
- ఈసంపెల్లి బిక్షం భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



నెల్లికుదురు నవంబర్20 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ పార్టీకోసం శ్రమించినప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. గురువారం మండలంలోని మునిగలవీడు గ్రామ మాజీసర్పంచ్, సీనియర్ నాయకులు ఈసంపెల్లి బిక్షం మృతి చెందడంతోవిషయం తెలిసిన ఎమ్మెల్యే మురళి నాయక్ బిక్షం భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయనవారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు.వారి వెంట మండలపార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,డిసిసి ఉపాధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్,వైస్ ఎంపీపీ జెల్లవెంకటేష్,గ్రామపార్టీ అధ్యక్షులు ఇసంపల్లి వెంకటేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు తుప్పతూరి రాజు,సతీష్ యాదవ్, మాజీ సర్పంచ్ పట్నాశెట్టి నాగరాజు, శ్రీరంగం శ్రీనివాస్, మాదరి ప్రశాంత్, బెల్లినర్సయ్య, బిల్లికొండనాగరాజు,ఇసంపల్లి చిరంజీవి, యాకయ్య, గిరగానిప్రవీణ్, బట్టు రాజశేఖర్, దబ్బెట మల్లయ్య,ప్రభాకర్, సంపత్, బంద ఉపేందర్, తరుణ్ తదితరులు ఉన్నారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడు తున్న గ్రామశాఖ అధ్యక్షులుఈసంపల్లి వెంకటేష్ తండ్రి ఎల్లయ్యపెరాల్సిస్ తో బాధపడుతున్న ఆయనను, కోతుల దాడిలో గాయ పడిన బొల్లి కొండ పెద్ద వెంకటయ్యను, పెరాలసిస్ తో బాధపడుతున్న తుప్పతూరి సారధి కుటుంబాన్ని పరామర్శించి,పలు సూచనలు చేశారు.

# కులాంతర వివాహ రక్షణ చట్టం తేవాలి

- కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దూడ్డెల రామ్మూర్తి

మరిపెడ,నవంబర్ 20,మేజర్ న్యూస్(సూర్య): మొయినాబాద్,షాద్ నగర్ పోలీసుల నిర్లక్ష్యంతోనే కులోన్మాదులుగా వ్యవహరించిన కొందరు వ్యక్తులు అత్యంత అమానవీయ క్రూరత్వానికి దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ హత్య జరిగిందని తక్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని నిందితులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి అన్నారు.గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో కుల దుర అహంకార హత్యలను నిరసిస్తూ నిర్వహించిన సభలో రామ్మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎర్ర రాజశేఖర్ కులదురహంకార హత్యను ఖండిస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించి దన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి మాట్లాడుతూ దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి అత్యంత దారుణంగా సజీవదహనం చేయడం ఘోరమని చర్యాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసులు దృష్టిలో ఉన్నప్పటికీ బాధితుడి కుటుంబాన్నే మొయినాబాద్,షాద్ నగర్ పోలీసులు బాధితులను బెదిరించడం,పెళ్లికి నిరాకరించడం జరిగిందన్నారు. వెంకటేష్ (అమ్మాయి తండ్రి) మృతుడి ఇంటికి వెళ్లి రాజశేఖర్ ను బయటికి తీసుకు వెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. తమ్ముడు ప్రేమకు సంబంధించి అన్నను ఒకవైపు పోలీసులు వేధించడం,మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడడం అత్యంత దారుణం అన్నారు.రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నప్పటికీ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ఆసిఫాబాద్లో శ్రావణి హత్య కూడా జరిగిందని,రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికి 142 కుల దురహంకార హత్యలు జరిగాయని అన్నారు.ఇంత జరుగుతున్నా ప్రభుత్వం గానీ,ముఖ్యమంత్రి గానీ ఈ వ్యవహారంపై స్పందించకపోవడం దారుణం అన్నారు.ఇకనైనా దీనిపై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకు రావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఇప్పటికైనా నిందితులను కఠినంగా శిక్షించకపోతే పోలీసు కార్యాలయాలను ముట్టడించడానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా వారి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాజశేఖర్ భార్య కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.పోలీసులు ఇకనైనా దళితులకు రక్షణ కల్పించకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రత్యేకంగా కులాంతర వివాహిత రక్షణ చట్టం కోసం నిర్వహించాలని డిమాండ్ చేశారు.హిందూ ధర్మం పేరుతో ప్రతీ రోజు మత విద్వేషాలు రెచ్చగొట్టే కేంద్రమంత్రి బండి సంజయ్, ఎల్లంపల్లిలో ఎర్ర రాజశేఖర్ ను ముస్లింలు క్రైస్తవులు చంపలేదని అగ్రకుల హిందువులు చంపితే దళితుడు మరణించారని చెప్పారు.142 కుల దురహంకార హత్యల్లో బిజెపి కేవలం ఒకే చోట మాత్రమే స్పందించిం దన్నారు. అక్కడ కూడా తమ రాజకీయ లబ్ది కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టడం కోసమే ప్రయత్నం చేసిందని మిగతా 141 కుల దురహంకార హత్యల్లో నిందితుల తరఫున బిజెపి నిలబడిందన్నారు కెవిపిఎస్ నేతలు నెగ్గ తేల్చారు.ఫాస్ట్ ట్రాక్కోర్టు ఏర్పాటు చేయాలని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య,సీనియర్ నాయకులు పాల్వాయి దుర్గయ్య,మండల బాధ్యులు బాణాల ఎల్లయ్య,నాయకులు వడ్లకొండ గంగరాజు, వినయ్, వెంకటేశు,నవీన్,స్వామి, బాబు, కవిత, కల్పన, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# అనాథ వృద్ధ శరణాలయంలో బిర్యాని ప్యాకెట్లు పండ్లు పంపిణీ

- ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ పవన మమత - భాస్కర్ దంపతులు



దేవరుప్పుల నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండలానికి చెందిన పవన మమత - భాస్కర్ దంపతులు ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సికింద్రాబాద్ లో నడిపిస్తున్న శ్రీ యాన్సి కంప్యూటర్ సర్వీస్ సెంటర్ 1000 ప్లస్ కస్టమర్ల ప్రేమతో అందించిన 5/5 స్టార్ రేటింగ్స్తో తన 2వ వార్షికోత్సవాన్ని గర్వంగా నిర్వహించుకున్న సందర్భంగా గురువారం దేవరుప్పుల మండలం సీతారామపురం గ్రామంలోని ప్రేమ సదన్ అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, అలాగే వెలిశాల గ్రామంలో అనాథ పిల్లల ఆశ్రమంలో బిర్యానీ ప్యాకెట్లు పండ్లు వేరువేరుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు పెదపూడి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు, షాప్ వార్షికోత్సవం, ఉద్యోగ విరమణ వంటి సందర్భాలను సేవా మార్గంలో జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. యువత, వ్యాపారులు, రాజకీయ నాయకులు, ఉద్యోగస్తులు ఇలా అందరు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. మీరు వచ్చి వ్యక్తి గతంగా ఇలాంటి కార్యక్రమాలు చేయుటకు ఇబ్బందిగా ఉంటే మా ఫౌండేషన్ అకౌంట్ కీ ఫోన్ పే చేస్తే 9533211544 మీ తరపున మా ఫౌండేషన్ కార్యక్రమం చేసి మీకు వీడియో పంపుతుందని, అదే విధంగా భాస్కర్ - మమత దంపతుల సేవా మనస్సును మెచ్చుకుంటూ, వారి శ్రీ యాన్సి కంప్యూటర్ సర్వీస్ సెంటర్ ఇంకా మరింత అభివృద్ధి చెంది లక్షలాది కస్టమర్ల ప్రేమాభిమానాలను పొందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సదన్ ఆశ్రమ నిర్వాహకులు బ్రహ్మచారి, సంతోష్, ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సభ్యులు ఉపేందర్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షలో ప్రతిభ కనబరిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థి దీక్షిత్

- విద్యార్థి విజయంపై అభినందనలు తెలిపిన పాఠశాల యాజమాన్యం





నెల్లికుదురు నవంబర్20 మేజర్ న్యూస్ (సూర్య) రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షలో ఆదర్శపాఠశాల విద్యార్థి సింగరం దీక్షిత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడని ఆదర్శ పాఠశాలప్రిన్సిపల్ ఉపేందర్ రావు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోగో సేవ విభాగ్ ఆధ్వర్యంలోజరిగిన పరీక్షలో రాష్ట్రస్థాయిలో 9వ తరగతి బి సెక్షన్ విద్యార్థి దీక్షిత్ కన్సోలేషన్ బహుమతి గెలుచుకోవడంతో గోసేవ విజ్ఞాన్ ప్రముఖ్ కందాళం కృష్ణమూర్తి,సహ ప్రముఖ్ శ్రీనివాస్ రావుపాఠశాలను సందర్శించి గెలుచుకున్న బహుమతిని ఉపాధ్యాయుల సమక్షంలో చెక్కు రూపంలో విద్యార్థికి అందజేసి శాలువా కప్పి సత్కరించారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు గో పరిరక్షణ,గో సంపదపైఅవగాహన పెంచే అంశాలను వివరించారు.పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు యుగంధర్,విద్యార్థి తండ్రి నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 6వ నేషనల్ వాటర్ అవార్డు అందుకున్న కలెక్టర్

### - జిల్లా కలెక్టర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రధానోపాధ్యాయులు



దేవరుప్పుల నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): ఆరవ నేషనల్ వాటర్ అవార్డ్స్ లో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి నుండి జల్ సంచాయి జన్ భగీదారి అవార్డు అందుకున్న జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ ను గురువారం జిల్లా కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కడవెండి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్ర రమేష్ నీర్మాల హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్ సింగరాజుపల్లి హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాస్కుల అంజయ్య తదితర ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు. జనగామ జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో తీసుకెళ్లిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తాళ్ళపల్లి లక్ష్మణ్ అజ్మీర్ బీమా ఉపాధ్యాయులు అజ్మీర ఈర్య కొండ శ్రీనివాస్ శాడ రవి పాల్గొన్నారు.

## రవాణాశాఖ స్పెషల్ డ్రైవ్

### - ముల్కనూర్ లో 10 కేసులు నమోదు



భీమదేవరపల్లి, నవంబర్ 20(మేజర్ న్యూస్ సూర్య): రవాణా శాఖ మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రత్యేక ఎన్‌ఫోర్స్మెంట్ డ్రైవ్‌లో భాగంగా గురువారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సమీపంలోని హుస్నాబాద్-హనుమకొండ ప్రధాన రహదారిపై అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. వాహనాల ఫిట్నెస్, అవసరమైన పత్రాలను తప్పనిసరిగా చూపించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి.అపర్ణ సూచించారు. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 10 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి రోడ్డుపైకి పంపిస్తున్న తల్లిదండ్రులపై కూడా కేసులు పెట్టనున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి వాహనం రోడ్డుపై సురక్షితంగా ప్రయాణించేందుకు చర్యలను మరింత పటిష్టం చేస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పిం చేందుకు పోలీసులు, హోంగార్డు శ్రీనాథ్ తో పాటు రవాణాశాఖ సిబ్బంది గ్రామాల్లో ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



దంతాలపల్లి,నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన పొన్నోటి పద్మ అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని దాట్ల గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ పరామర్శించారు. పద్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యుల ఓదార్చి,ప్రగాఢ సానుభూతిని తెలిపారు వారి వెంట గున్నేపల్లి మాజీ సర్పంచ్ గండి వెంకట్ నారాయణ గౌడ్, యూత్ లీడర్ మనోజ్,కొండపల్లి ఉప్పయ్య,బోడపర్తి జంపయ్య,బద్రి ఉన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





కొడకండ్ల నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనులు ప్రారంభించినారు. మొత్తం రూ. 94 లక్షల వ్యయంతో చేసిన నిర్మాణ, మరమ్మత్తు పనులను గురువారం స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి శంకు స్థాపన చేసి అధికారికంగా ప్రారంభించారు.

పాఠశాల అభివృద్ధి భాగంగా అదనపు తరగతి గదులు, గతంలో నిలిచిపోయిన పెండింగ్ పనులు, విద్యార్థినుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త శౌచాలయాల నిర్మాణం పూర్తి చేయబడింది. ఈ సదుపాయాలు వినియోగంలోకి రావ డంతో పాఠశాలలో చదువుతున్న బాలికలకు నాణ్యమైన విద్యా వాతావరణం అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లా డుతూ బాలికల విద్యకు ఆటంకాలు లేకుండా ఉత్తమ వసతులు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి విద్యా సంస్థలో మౌలిక సదుపాయాల మెరుగుదలను ప్రాధా న్యతగా చూస్తున్నాం అన్నారు. ఈ కార్య క్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు, తల్లిదండ్రులు కొత్త భవనాలు అందుబాటులోకి రావడంపై సంతోషం వ్యక్తం చేశారు.



# నూతన అంగన్‌వాడీ భవనం ప్రారంభం

### - ఆనందం వ్యక్తం చేసిన సిడిపిఓ



కొడకండ్ల నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు ఐదు లక్షల రూపాయలతో పూర్తి చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కొడకండ్ల మండల కేంద్రంలోని ఏడవ సెంటర్‌లో ఎంతోకాలంగా అసంపూర్తిగా నిలిచి ఉన్న అంగన్వాడీ భవనంపూర్తి అయినది. చిన్నారుల పోషణ, ఆరోగ్యం, ప్రాథమిక విద్య కోసం ఉపయోగపడే ఈ అంగన్వాడి కేంద్రం ఎంతోకాలంగా పనులు ఆగిపోయి ఉండగా, పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి తమ ఎమ్మెల్యే నిధుల నుంచి రూ. 5 లక్షలు విడుదల చేసి నిర్మాణ పనులను పూరి చేశారు. పూర్తయిన ఈ అంగన్వాడీ భవనాన్ని గురువారంఎమ్మెల్యే స్వయంగా ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తెచ్చారు. స్థానిక ప్రజలు, మహిళలు, అంగన్వాడీ వర్కర్లు ఈ కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యేకి తమ కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు, పోషకాహార పంపిణీకి, గర్భిణీ మరియు బాలింతలకు సేవలందించే ఈ కేంద్రం కొత్త భవనం అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. అంగన్వాడీలు గ్రామీణ కుటుంబాలకి సేవల కేంద్రాలు. చిన్నారుల భవిష్యత్తు అభివృద్ధిలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. అసంపూర్తిగా ఉన్న ఈ భవనాన్ని ప్రజల అభ్యర్థనపై ప్రాధాన్యతగా తీసుకొని నా నిధులతో పూర్తి చేశాం. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇలాంటి సదుపాయాల అభివృద్ధిని కొనసాగిస్తాం అని తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది మాట్లాడుతూ కొత్త భవనం కారణంగా పిల్లలకు మంచి వాతావరణం, తల్లి-శిశు అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం కలిగిందని భావోద్వేగంగా తెలిపారు. గ్రామస్తులు ఎమ్మెల్యే స్పందనను, అభివృద్ధిపై ఉన్న కట్టుబాటును ప్రశంసిస్తూ, ఎన్నేళ్లుగా ఆగిపోయిన పని ఒకే నిర్ణయంతో పూర్తి చేశారు అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సరళ, ఝాన్సీ, శ్రీదేవి, మల్లీశ్వరి, సారిక,సావిత్రి అంగన్వాడి టీచర్లు మాధవి, మహిముద,సరిత, నర్సమ్మ,ఉప్పల లక్ష్మి, మంజుల, వినోద ఆయమ్మలు శ్రావణి, శారద, శోభ ఎల్లమ్మ, ఉపేంద్ర ,ఎనిషా స్థానికులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు చెరువు మత్స్యకారులకు జీవనోపాధినిస్తుంది

- మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా బలపడటం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం”
- ప్రభుత్వం అందించే చేయూతను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి
- ఆత్మకూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువులో 100 శాతం సబ్సిడీపై ఉచిత చేప పిల్లలు విడుదల చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



ఆత్మకూరు నవంబరు 20, మేజర్ న్యూస్ (సూర్య): గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువులో 100శాతం సబ్సిడీపై ఉచిత చేప పిల్లలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున చేప పిల్లలను సరఫరా చేస్తూ 100శాతం రాయితీపై ఇస్తున్నామన్నారు. మత్స్యకార జీవన విధానంలో పెను మార్పులు తీసుకు వస్తున్నామని, ప్రత్యక్షంగా మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికపరంగా బలోపేతం చేయడమే తమ లక్ష్యమని, పరోక్షంగా మన రాష్ట్రంలో చేపల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. ఆత్మకూరు పెద్ద చెరువులో 7 లక్షల 35వేల పిల్లలను విడుదల చేసామన్నారు. పరకాల నియోజకవర్గం లో (227) చెరువులకు గాను మొత్తం (51.98) లక్షల చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రభుత్వం మహిళా సంఘాలకు 60 శాతం సబ్సిడీతో మొబైల్ షిప్ అవుట్లేట్లను ఇవ్వడం



జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే చేయూతను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యశాఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ శ్రీపతి ,, మండల తహసిల్దార్ ఎన్. జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాసరెడ్డి, ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్, ప్రభుత్వ అధికారులతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు, కంచ రవికుమార్, మాజీ ఎంపీటీసీలు , మాజీ ఉపసర్పంచ్చులు , మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు పరికరాల వాసు, బరుపట్ల కిరీటి ,మండల ప్రధాన కార్యదర్శి ఉడుత మహేందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏర్కొండ రవీందర్, బోరిగం స్వామి , కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి ,రేవూరి జలంధర్ రెడ్డి, ఎండి కాజా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, కాంగ్రెస్ మండల సమన్వయ సభ్యులు ఎం.ఏ. అబ్దుల్ గఫూర్, ముద్దం సాంబయ్య, ఎనక తల రవీందర్, దొంకదువ్వ రాజయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ బూరా రాజేందర్ ,కాడబోయిన మొగిలి ,కోగిలా సారంగపాణి, జన్ను కోటి, నాగెల్లి కిరణ్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెల్దె వెంకటేశ్వర్లు , మండల ప్రచార కార్యదర్శి అల్వాల రవి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య కుమార్, , మండల యూత్ కాంగ్రెస్ నాయకులు , వడ్డేపల్లి ప్రసాద్, గుండెబోయిన శ్యామ్, తాళ్ల రాంబాబు తాళ్ల రాజేందర్ మాజీ రైతు కోఆర్డినేటర్ మత్స్యకార సొసైటీ మండల అధ్యక్షులు భాష బోయిన సాగర్, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి, భయ్యా రాజు, కుక్కల రఘు, గుండెబోయిన రఘుపతి భాషా బోయిన సుధాకర్, కుక్కల కుమారస్వామి, బగ్గీ శ్రీనివాస్, గుండెబోయిన కుమార్ ,గుండెబోయిన కుమారస్వామి, భయ్యా వీరస్వామి ,భయ్యా సుధాకర్ ,గుండెబోయిన ఐలయ్య పాల్గొన్నారు



# గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయండి

- ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించండి
- స్థానిక ఎన్నికలపై ఫోకస్ చేయండి
- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

కమలాపూర్ నవంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య : గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం కానిపర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రవీందర్,మాజీ ఉప సర్పంచ్ ఇసంపెల్లి రమేష్,మాజీ వార్డు సభ్యులు చంద్రమౌళి హైదారాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తనవంతు సహకారం కానిపర్తి గ్రామానికి ఎప్పుడు ఉంటుందని ఎమ్మెల్సీ భరోసా ఇచ్చారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. పార్టీకి మన కష్టాన్ని ఇస్తే అంతకు రెట్టింపు స్థాయిలో పార్టీ మనల్ని గౌరవిస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో ప్రజలకు అర్థం అయ్యేలా వివరించాలని కోరారు. ఎమ్మెల్సీ నీ కలిసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండ తిరుపతి గౌడ్ ఉన్నారు.



# గ్రామ సమస్యలను ఎమ్మెల్యేకి విన్నవించిన సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు



నెల్లికుదురు నవంబర్ 20 మేజర్ న్యూస్(సూర్య) గ్రామంలోని సమస్యలను వెంటనే తీర్చాలని సిపిఎం మండల కార్యదర్శి సైదులు అన్నారు. గురువారం మండలంలోని మునిగలవీడుకువచ్చినటువంటి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కు గ్రామసమస్యలను వివరించారు. అనంతరం సైదులు మాట్లాడుతూ గ్రామంలో దళితులకు ఉండబడిన స్మశానవాటికకు నిధులు మంజూరు చేయాలని మంచి నీటి బొరును మంజూరు చేసి నీటి సౌకర్యం కల్పించాలని గ్రామంలో అనేక సంవత్సరాలుగా పడవు పడ్డ బావులను పూడిపించాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని పలు సమస్యలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, వేణు, వెంకన్న, ఐలయ్య, యాకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నవంబర్ 23న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్

- ప్రతిభ కనబర్చిన 10 మంది విద్యార్థులకు ఉచిత విద్య
- వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, చైర్మన్ మోషన్ ఐఐటీ నీట్‌కాలేజ్




హసన్పర్తి, నవంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య) హన్మకొండ నయీమ్ నగర్ మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీలో ఈ నేల 23న జరిగే మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ పోస్టర్ ను కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ గురువారం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేణు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. ఐఐటి, నీట్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్య సంస్థ అయిన రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ ఈ నేల 23న దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ టాలెంట్ టెస్ట్ ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ అర్హులని అన్నారు. దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ టెస్ట్ వ్రాసే విద్యార్థులలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, రూ. 2.50 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మోషన్ ఐఐటీ, నీట్ వరంగల్ సెంటర్ నుండి కూడా మోషన్ టాలెంట్ టెస్ట్ లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు మొదటి ర్యాంక్ విద్యార్థికి ల్యాబ్ టాప్ రెండవ ర్యాంక్ సాధియించిన విద్యార్థి కి టాబ్ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. కావున ఈ మంచి అవకాశాన్ని ఈ సంవత్సరము 10వ తరగతి చదువుతున్న స్టేట్, సిబిఎస్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. టాలెంట్ టెస్ట్ రిజిస్ట్రేషన్ కోసం 9703000850/851/852 సెల్ నెంబర్లకు మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ నయీమ్ నగర్, హన్మకొండ నందు సంప్రదించగలరని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, ఏజీఎం శనిగరపు సుమన్, ఏవో తాళ్లపెల్లి రమేష్, పాక నాగరాజు,రచ్చ కుమార్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సురేందర్, తాళ్లపెల్లి వెంకట్,రావుల రవీందర్, ఒంటెరు మనోహర్, బోద సంతోష్,జి. అనిల్, రంజిత్,కాలేజీ సిబ్బంది లక్ష్మణ్, మౌనిక,ఉమ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

## - కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరుతున్నారు
## - రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి
## - పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





ఆత్మకూరు నవంబరు 20, మేజర్ న్యూస్ (సూర్య): గురువారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మండల రైతు సమన్వయ సమితీ సభ్యులు జిల్లపెల్లి సారయ్య, ఎరుకల నాగరాజు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు తప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలతో మమేకమై,అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విశ్వాసంతో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి అని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అలాగే, కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.అనంతరం ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు, కంచ రవికుమార్, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉపసర్పంచులు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు పరికరాల వాసు, బరుపట్ల కిరీటి ,మండల ప్రధాన కార్యదర్శి ఉడుత మహేందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏర్వొండ రవీందర్, బోరిగం స్వామి , కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి ,రేవూరి జలంధర్ రెడ్డి, ఎండి కాజా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, కాంగ్రెస్ మండల సమన్వయ సభ్యులు ఎం.ఏ. అబ్దుల్ గఫూర్, ముద్దం సాంబయ్య, ఎనక తల రవీందర్, దొంకదువ్వ రాజయ్య, మోరే హరినాథ్ ,మోరె పూర్ణచందర్, పిఎసిఎస్ డైరెక్టర్ బూరా రాజేందర్ కాడబోయిన మొగిలి, కోగిల సారంగపాణి, జన్ను కోటి ,నాగేల్లి కిరణ్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెల్దె వెంకటేశ్వర్లు , మండల ప్రచార కార్యదర్శి అల్వాల రవి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య కుమార్, , మండల యూత్ కాంగ్రెస్ నాయకులు , వడ్డేపల్లి ప్రసాద్, గుండె బోయిన శ్యామ్, మాజీ రైతు కోఆర్డినేటర్ మత్స్యకార సొసైటీ మండల అద్యక్షులు భాష బోయిన సాగర్, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి, భయ్యా రాజు, కుక్కల రఘు, గుండెబోయిన రఘుపతి భాషా బోయిన సుధాకర్, కుక్కల కుమారస్వామి, బగ్గి శ్రీనివాస్, గుండె బోయిన కుమార్ గండెబోయిన కుమారస్వామి, భయ్యా వీరస్వామి ,భయ్యా సుధాకర్ , ఐలయ్య పాల్గొన్నారు



# వీరన్న సన్నిధిలో మహా చండీ హెూమం

## - వేడుకల్లో పాల్గొన్న దేవాదాయ డిసి

భీమదేవరపల్లి, నవంబర్ 20(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో గురువారం చండీ హెూమ పూర్ణాహుతి కార్యక్రమాలు ప్రతిష్ఠాత్మకంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ ఉప కమిషనర్ సంధ్యారాణి, మెదక్ జిల్లా సిద్ధిపేట డివిజనల్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పూర్ణా హుతి అనంతరం ఉప కమిష నర్ సంధ్యారాణి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి, భద్రకాళి అమ్మవారిని దర్శించు కున్నారు. దేవస్థానం తరపున ఆలయ ఈవో కిషన్ రావు వారికి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజే శారు. ఈ సందర్భంలో ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. ఇందులో ఆలయ అర్చకులురాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, వినయ్‌శర్మ, సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.



# చాతల్ల కుటుంబాన్ని ఆత్మీయ పలకరింపు



హసన్పర్తి, నవంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య) భారత రాష్ట్ర సమితి వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు చాతల్ల వేణుగోపాల్, స్వేరోస్ ఇంటర్నేషనల్ కో కన్వీనర్ చాతల్ల సదానందం తల్లి ఉపేంద్ర ఇటీవల అకాల మరణం చెందింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ గురువారం స్వేరోస్ ఆత్మీయ పలకరింపు పేరుతో పెంబర్తి గ్రామానికి గ్రామంలోని వారి స్వగృహంలో ఉపేంద్ర చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. తదనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. స్వేరోస్ పలకరింపు పేరుతో మజ్జిగ, పండ్లతో కడుపు సల్ల చేయడం చాలా మంచి కార్యక్రమాన్ని చెప్పి వీరి కుటుంబానికి అండగా నిలబడదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి హసన్పర్తి మండల అధ్యక్షులు,బండి రజని కుమార్,కల్వల సుదర్శన్,మంద శ్యామ్,స్వేరో నాయకులు పుల్ల కిషన్,శిరీష,చింత సదనందం,శనిగరపు శ్రీనివాస్,అమ్మఒడి శ్యామల,మంద మనోజ్,తెల్లూరి సురేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్య కుటుంబానికి అండగా ఉంటాం



కమలాపూర్ నవంబర్ 20 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గతంలో రాజయ్య కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న రాజయ్య కూడా అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయారు. స్థానిక మాజీ ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. 50 కిలోల బియ్యాన్ని ఆ కుటుంబానికి అందచేశారు. భవిష్యత్ లో ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# గ్రామీణ శిశు అభివృద్ధికి అంగన్వాడీలే పునాది



నల్లబెల్లి నవంబరు 20 మేజర్ న్యూస్ సూర్య : అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ శిశు అభివృద్ధికి పునాది వంటివని తాసిల్దార్ ముప్పు కృష్ణ, నర్సంపేట సిడిపిఓ మధురిమ అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం అంగన్వాడీ టీచర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ శిశు ఆరోగ్యం, పోషణ, టీకా కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. బాల్యవివాహాలు, బాల కార్మికత్వం, మహిళలపై హింస వంటి సమస్యలను గుర్తించి ప్రజల్లో అవగాహన కల్పించడంలో అంగన్వాడీ టీచర్లు ముందుండాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, టీకాలు, గర్భిణీల సేవల్లో అంగన్వాడీ టీచర్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి విజయ్ కుమార్, ఎంపీడీవో శుభనివాస్, ఎస్సైలు గోవర్ధన్, వెంకటరెడ్డి, ఎంఈఓ అనురాధ, ఏవో రజిత, నల్లబెల్లి, మేడేపల్లి వైద్యాధికారులు ఆచార్య, జ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పసుల శివ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్





ఆత్మకూరు నవంబరు 20, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన స్వేరోస్ నాయకుడు పసుల శివ ఆకస్మికంగా అకాల మృతి తో, అతని కుటుంబ సభ్యులను బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వేరోస్ వ్యవస్థాపకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. గురువారం అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలోని శివ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శివ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. స్వేరోస్ సంస్థ లో శివ యాక్టివ్ గా పనిచేశారని ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర నాయకులు చింత సదానందం, పుల్ల కిషన్,మంద శ్యామ్, టీయూడబ్ల్యుజే జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం రాజ్ కుమార్, స్వేరోస్ నాయకులు మంద మనోజ్, తెలూరి సురేష్, ఎల్టూరి సాయి, సుభద్ర, శ్యామల, మధుకర్, శనిగరం సాజహాన్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## పొగ మంచు వేళ జాగ్రత్తలు అవసరం

### - ఎస్సై వి.గోవర్ధన్




నల్లబెల్లి , నవంబర్ 20 , మేజర్ న్యూస్ సూర్య : పొగమంచు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పౌరులు, ప్రయాణికులు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని నల్లబెల్లి ఎస్ఐ గోవర్ధన్ సూచించారు. ఉదయం పూట కనిపించే ఘనమైన మంచు కారణంగా విజిబిలిటీ తగ్గిపోవడంతో రహదారులపై ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అత్యవసర కారణం తప్పితే ఉదయం ఎనిమిది గంటలలోపు ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదన్నారు. మంచు ఎక్కువగా కురిసే సమయంలో తప్పనిసరిగా వాహనాల హెడ్‌లైట్లు ఆన్‌లో ఉంచడం, వేగాన్ని తగ్గించడం, రహదారిపై దూరం పాటించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ గోవర్ధన్ సూచించారు. ముఖ్యంగా జాతీయ రహదారి మార్గంలో ప్రయాణించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని, నియమ నిబంధనలు పాటిస్తేనే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసులు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక




బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 20 : రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ నెట్ బాల్ పోటీలకు బయ్యారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు అంకం సాయికుమార్,బొల్లం చరణ్ ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు దేవేంద్రాచారి తెలిపారు.ఈ నెల 21,22,23 తేదీల్లో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ (టైం స్కూల్)నల్గొండ లో నిర్వహించే నెట్ బాల్ పోటీలకు మహబూబాబాద్ జిల్లా టీం తరపున విద్యార్థులు పాల్గొంటారని వారు తెలిపారు.నల్గొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటిల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయిలో కూడా సెలెక్ట్ కావాలని పి.డి కె.సునీత ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ

- ఎర్రజెండా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం
- పేదల కోసం పుట్టిందే సిపిఐ
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు







గూడూరు నవంబర్ 20 మేజర్ న్యూస్( సూర్య) : కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని,దేశంలో వంద సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. సిపిఐ వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ నుండి ప్రారంభమైన సిపిఐ బస్సు యాత్ర గురువారం అరవ రోజు మహబూబబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానికి చేరింది.అంతకముందు బైక్ ర్యాలీతో స్వాగతం పలుకగా, అంబేద్కర్,కొమురం భీం విగ్రహాలకు శ్రీనివాస్ రావు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ దేశంలో రానున్న రోజులలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని, ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సిపిఐ ఉద్యమిస్తున్నదని, ముఖ్యంగా నిరుపేదలైన అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఎర్రజెండా పోరాటాలతో పేదలకు భూములు దక్కుతాయని, ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.దేశంలోని మతోన్మాదాన్ని తరిమికొట్టుటకు, సమ సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టులు ఏకం కావాలని అన్నారు.సిపిఐ వందేళ్ళ ఉత్సవాల జాతీయస్థాయి ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాదిమందితో భారీ బహిరంగ సభ జరగనుందని వారు తెలిపారు. . ఈ బస్సు జాతాలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారపాక అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంట రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రెహమాన్,సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి రెడ్డి, ఈ కార్యక్రమంలో మండల నాయకులు చొప్పరి శేఖర్, మాలోత్ రవీందర్, మంద భాస్కర్, దాసరి సాయిలు, పూజారి రవి, కరుణాకర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర
- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- పలు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



మహబూబాబాద్ నవంబర్20 మేజర్ న్యూస్(సూర్య): రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీఠం వేస్తుందని శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు గురువారం మండలంలోని అయొద్య ,సోమ్లతండ, పర్వతగిరి, రోటిబండతండా,జంగిలిగొండ,విఎస్ లక్ష్మిపురం గ్రామాలలో ఐకెపి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ముందుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు మంగళహారతులతో, పూలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమంపై దృష్టి సారించిందని, వరి ధాన్యం కొనుగోలుపై మద్దతు ధరలతో పాటు ,బోనస్ చెల్లిస్తూ కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి అధిక లాభాలు పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో టెంటు, మంచినీటి సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తదితర సామాగ్రి అందుబాటులో ఉండేలా సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి సుస్మిత ,మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్ తిరుపతి రెడ్డి, ఎపిఎం శంకర్,సిసిలు శ్రీదేవి,సుమలత, స్వర్ణలత,జిపిఓ షేక్ అక్బర్ పాషా,ఎఇఓలు, కార్యదర్శులు,సిఎ లు,విఓఎ లు,మండల పార్టీ అధ్యక్షులు మిట్ట కంటి రామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేవారం ప్రకాష్ రెడ్డి, మీసాల సురేష్ మీసాల వెంకన్న, మహేష్, బుచ్చయ్య, నారాయణ సింగ్, గొడుగు విజయ,పర్కాల రామ, గుండెబోయిన పవన్ భాగ్యలక్ష్మి, శ్రావణి,ఉమ పాల్గొన్నారు.



# సోసైటీ చైర్మన్,పాలకవర్గం అవినీతికి
# పాల్పడ్డట్టు ఎక్కడన్నా ఉందా ?

## - సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 20. బయ్యారం ప్రాథమిక సహకార సంఘ కార్యాలయంలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ జిల్లా లలో కొన్ని అనివార్య కారణాల వల్ల సోసైటీ లలో స్పెషల్ ఆఫీసర్ ల ను నియమించడం జరిగిందనీ, 108 మంది సొసైటీ డైరెక్టర్లు హైకోర్టుని ఆశ్రయించారు.ప్రభుత్వం చెప్పే కారణాలు సొసైటీ డైరెక్టర్లకు వర్తించవని, పాలకవర్గాలని రద్దు చెయ్యడం కరెక్ట్ కాదని సొసైటీ చైర్మన్ లు డైరెక్టర్ లు కోర్టును ఆశ్రయించారు.కోర్టు వెంటనే స్పందించి మాకు స్టే ఇవ్వడం జరిగిందని చైర్మన్ మూల మధుకర్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా బయ్యారం సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,పాలక వర్గం బాధ్యతలు చేపట్టారు.రద్దు పరిచిన సొసైటీ సంఘాలన్నింటినీ మళ్ళీ రెన్యూవల్ చేయాలని కోర్టు ఆదేశించిందనీ కోర్టు ఆదేశం ప్రకారం బుధవారం నాడు తిరిగి బయ్యారం సొసైటీ పాలకవర్గాన్ని విధుల్లోకి తీసుకోవాలని డిసిఓ ఆర్డర్ ఇచ్చారని తెలిపారు.మా పాలకవర్గాన్ని రెన్యువల్ చేయకుండా ఉండడానికి కారణాలు తొమ్మిది ఉన్నాయని,ఈ తొమ్మిది కారణాలలో చైర్మన్ కానీ సొసైటీ డైరెక్టర్లు గాని వ్యక్తిగతంగా చేసిన తప్పిదాలు ఏమీ లేవు.మా డైరెక్టర్ జూలకంటి సీతారామరెడ్డి వ్యవసాయ అవసరాల నిమిత్తం క్రాప్ లోన్ తీసుకొని ఆ డబ్బులు మిస్ యూస్ చేసినట్టు ఆరోపణ.అంతే కానీ మిగతా వాటిలో సొసైటీలో ఎక్కడ కూడా అవినీతి జరిగినట్టు,నిధులు గోల్ మాల్ జరిగినట్టు ఏ నివేదికలో లేదు.రైతు సంక్షేమ కార్యక్రమాలు రైతులందరికి ఉపయోగపడే విధంగా స్వచ్ఛందంగా ముందు పోతుంటే, రైతులలో చైర్మన్ కి ఎక్కడ మంచి పేరు వస్తుందో అని నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధి ఆరోపణలు చేపిస్తున్నారు.అయినా కానీ ఏ ఒక్క ఆరోపణ నిరూపితం కాలేదు.రెండు నెలల క్రితం జరిగిన ఈ సంఘటనలో మొత్తం అవినీతి జరిగిందని అందుకే సొసైటీని రద్దు చేశారని వ్యాఖ్యలు చేశారు.అసలు పాలకవర్గం రద్దయిందా లేదా సొసైటీ రద్దు అయిందా ఆందోళన కు గురిచేసే ప్రకటనలు చేశారు.కొంతమంది సోషల్ మీడియా వేదికగా కొన్ని పేపర్లు సొసైటీ రద్దు అయిందని అసలు సొసైటీ రద్దు కాదు పాలకవర్గాన్ని మాత్రమే నిలిపివేశారని, రైతులను భయాందోళనలకు గురి చేశారు.సొసైటీ పాలక వర్గాన్ని రద్దు చెయ్యడానికి 9 కారణాలున్నాయి .గడువు అయిపోయిన రుణాలు రికవరీ చెయ్యకపోవడం,సుమారు మూడు కోట్ల 89 లక్షల 32 వేలు సొసైటీ రికవరీ చెయ్యడంలో విఫలం కావడం 1440 మంది రైతుల తీసుకున్న రుణాలు వసూలు చేయలేదని ప్రధాన ఆరోపణ.బ్యాంకు లెక్కల్లో అసమానతలు ఉన్నాయని గుర్తించడం.బ్యాంకు కి సొసైటీ కి మధ్య బ్యాలెన్స్ లో తేడాలు ఎందుకు వస్తున్నాయో బ్యాంకు మేనేజర్ ని కలిసి అడిగాము.ఈ లెక్కల్లో తేడాలు మా పాలకవర్గంలో వచ్చాక వచ్చిందా లేక పాత పాలక వర్గం ఉన్నప్పుడు మొదలు అయ్యిందా అనేది సమాధానం బ్యాంకు అధికారులు ఇవ్వలేదు. బ్యాంకు రుణాలు కట్టని వారి జాబితా సిద్ధం చేయకపోవడం,రుణాలు రికవరీ చేయకపోవడం వంటివి.సొసైటీ పరిధిలో మేము పబ్లిసిటీ చేయడంలో రికవరీ చేయడంలో వైఫల్యం చెందడం అనేది ప్రతి సంవత్సరం కూడా రైతులకి నోటీసు ఇచ్చాం.ఆటోల ద్వారా పబ్లిసిటీ చేశాం. కానీ దాన్ని అధికారులు పరిగణలోకి తీసుకోలేదు. లావాదేవీలన్నీ రైతులకు వివరి ంచడం జరిగింది.మహాజన సభ ముందు రుణాలు చెల్లించని వారి లిస్టు పెట్టలేదని, రుణాల రికవరీ లో కూడా పాలకవర్గాన్నే తప్పు పట్టారు.కమిటీ సభ్యుల్లో నలుగురు డిఫాల్టర్లు ఉన్నట్టు తెలిపిన గాని డిసిఓ చర్యలు తీసుకోలేదు.రుణమాఫీ రావడం వల్ల ముగ్గురు పాలక వర్గ సభ్యులు లోన్స్ నుంచి రికవరీ అయ్యారు. ఇంకొకరు మిగిలిపోయారు సీతా రామరెడ్డి 2 లక్షల 56 వేలు కట్టాలి.నాపై కూడా 70 వేల రూపాయల ఆరోపణ వచ్చింది.ఆ సొమ్ము వెంటనే చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజ్జా వెంకటేశ్వర్లు, తిరుమల ప్రభాకర్ రెడ్డి,చెరుకుపల్లి నాగమ్మ, నర్సయ్య, కసనబోయిన శ్రీనివాస్,తెల్లం బిక్షం, రాసమల్ల నాగేశ్వరరావు,తమ్మిశెట్టి వెంకటపతి, గట్ల గణేష్,రమేష్,సుధాకర్,పగడాల శ్రీను,తొట్టి కృష్ణ, తాడేబోయిన ప్రభాకర్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రగతి శీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 20 : 2025 నవంబర్ 30న కొత్తగూడెంలో జరుగు ప్రగతి శీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కరపత్రాలు గురువారం బయ్యారం గాంధీ సెంటర్ లో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు శారు కవిత మాట్లాడుతూ మానవ చరిత్ర నిర్మాణంలో స్త్రీ పాత్ర అమోఘమైనదనీ,స్త్రీ లేని చరిత్ర జగతిలో లేదని అన్నారు.ప్రపంచంలో జరిగిన అనేక పోరాటాలలో స్త్రీలు పురుషులతో సమానంగా పాల్గొన్న చరిత్ర ఉందన్నారు.పగతి శీల మహిళా సంఘం దేశంలో,రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింసకు,అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఉందన్నారు.గత ఐదు దశాబ్దాలుగా స్త్రీల సమస్యల మీదనే కాకుండా సమాజ మార్పు కోసం జరిగే పోరాటాలలో కీలక భూమిక పోషిస్తుందని అన్నారు.ప్రజా ఉద్యమ నిర్మాణ క్రమంలో కసాయి పోలీసుల భూటకపు కాల్పుల్లో స్నేహ లత,పంచాది నిర్మల,అంకమ్మ,సరస్వతి,శాంతక్క,లలితక్క,చింతాలక్ష్మి,సునేనా,సుజాత,లక్ష్మక్క రంగవల్లి లాంటి ఎందరో వీర వనితలు అమరత్వం పొందిన చరిత్ర ఉందన్నారు.గత పోరాటాలను సమీక్షించుకొని,భవిష్యత్ పోరాట రూపాలను ఎంచుకోవడం కోసం,నిర్మాణాన్ని పటిష్ట పర్చుకోడానికి రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభ నవంబర్ 30న కొత్తగూడెం పట్టణంలో జరుగుతుంది.ఈ జనరల్ కౌన్సిల్ లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నాయకులు కుంజ వసంత.వంద అరుణ.గోనె భాగ్యలక్ష్మి.తాటిపాముల ఉమా తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి

## – టీఎస్‌యుటిఎఫ్ డిమాండ్



భీమదేవరపల్లి, నవంబర్ 20 (మేజర్ న్యూస్ సూర్య): కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీఎస్‌యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సిహెచ్. రవీందర్ రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భీమదేవరపల్లి మండలంలోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్‌లో భాగంగా నిర్వహించిన కేజీబీవీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి సాధారణ టైమ్ స్కేల్ ప్రకటించకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలలో కేర్ టేకర్‌ను నియమించడంతో పాటు 29 రోజుల సర్వశిక్ష సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు మాట్లాడుతూ గురుకులాల పని వేళలు సవరించాలని, మహిళా ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీ నుండి మినహాయింపు ఇవ్వడం, రెండు సంవత్సరాల చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఐదు విడతల కరువు భత్యాన్ని విడుదల చేసి, పిఆర్సీ నివేదికను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటిఎఫ్ భీమదేవరపల్లి మండల బాధ్యులు ఎం. సమ్మయ్య, జి. ప్రదీప్‌కుమార్, బి. దేవేందర్ పాల్గొన్నారు.

# పశు వైద్యశాల ఆకస్మిక తనిఖీ

## – పశువైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

## – డిస్టిక్ వెటర్నరీ ఎనిమల్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్

దంతాలపల్లి,నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని పశు వైద్యశాలను గురువారం డిస్టిక్ వెటర్నరీ ఎనిమల్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ అకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా పలు రికార్డులను పరిశీలించి, పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వివరాలు, టీకాలకు సంబంధించిన ఆన్లైన్,అప్లోడ్ వివరాలను వైద్యుల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని,మెరుగైన వైద్య సేవలను అందించాలని, వైద్యశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, పశువైద్యానికి అవసరమే మందుల కొరత రానివ్వకుండా ఉన్న మందులను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే పశు వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని లేనిచో వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.పశు వైద్యులు డాక్టర్ నౌసిన్ పాల్గొన్నారు.



# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



హన్మకొండ: నవంబర్ 20, మేజర్ న్యూస్ సూర్య : జిల్లా గ్రంధాలయ సంస్థ హన్మకొండలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ అధ్యక్షుతన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. వారోత్సవ కార్యక్రమం ముగింపు సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై గ్రంధాలయం లోని సరస్వతి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగరాలని, ప్రస్తుత సమాజంలో మానవుడికి టెక్నాలజీ ఎంత ముఖ్యమో , గ్రంధాలయాలు పుస్తకాలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. యువత, విద్యార్థిని విద్యార్థులు, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, ఆ లక్ష్యం దిశగా వారి యొక్క ప్రయాణాన్ని, కన్న తల్లిదండ్రులకు మరియు చదువు చెప్పిన గురువుకి, పెద్దలపట్ల అంకితభావంతో, మెదగాలని తెలిపారు. యువతను విద్యార్థి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు చేసినప్పటి వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు, వివరించడం జరిగింది, దాంతోపాటు ప్రస్తుతం ఉన్నటువంటి చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ గ్రంథపాఠలకు ఉపయోగకరమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తునందుకు చైర్మన్ సేవలను కొనియాడారు. ఇక ముందు కూడా గ్రంథాలయంలో నిరుద్యోగులకు,విద్యార్థిని, విద్యార్థులకు ఉపయోగకరమైన వనరులు సమకూర్చాలని నా వంతు సహాయ సహకారలు అందజేస్తానని తెలిపారు. హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయములో ఉన్నటువంటి వసతుల గురించి, గ్రంథ పాఠకులకు తగిన విధంగా సమాకురుస్తున్నామని తెలిపారు. మరో మూడు నెలలో గ్రంథలాయములో పాఠకులకు ఆడిటోరియం మరియు అమ్మాయిలకు, రీడింగ్ హాల్ ప్రారంభిస్తామని తెలిపారు. ఆ తదుపరి గ్రంధాలయం గత వారం రోజుల నుండి వివిధ రంగాలలో పాల్గొని గెలుపొందిన పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు మరియు గ్రంథ పాఠకులకు ఎమ్మెల్యే నాయిని, చైర్మన్ చేతుల మీదుగా బహుమతుల అందజేశారు. కార్యక్రమములో హనుమకొండ జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కే. శశిజా దేవి, స్థానిక కార్పొరేటర్లు తోట వెంకన్న, నెక్కొండ కవిత కిషన్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బి.విక్రమ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిన్ని లక్ష్మణ్, కందుల సృజన్ కాంత్, ఆర్టీవో హనుమకొండ మెంబెర్ పలగొండ సతీష్, లైబ్రేరియన్ మలుసూరు, పురుషోత్తం రాజు, జూనియర్ అసిస్టెంట్ పి.సంతోష్ కుమార్, రికార్డు అసిస్టెంట్ మమత, ఇంటర్నెట్ సెక్షన్ నిర్వాహకులు రాజేష్, గ్రంథలయ సిబ్బంది,గ్రంథపాఠకులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### - ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి
### - డిటిఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్ప రాంరెడ్డి



దేవరుప్పుల నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్ప రాంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన మండల డిటిఎఫ్ సర్వసభ్య సమావేశానికి హాజరైన మాట్లాడారు. రిటైర్మెంట్ బెనిఫిట్ బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లించక పోవడంతో రిటైరైన ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కెజిబివి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయిందన్నారు. 5 డిఏ లు పెండింగులో పెట్టడం, పి ఆర్ సి నివేదికను తెప్పించుకొని అమలు చేయక పోవడం దారుణమన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ, ఉపాధ్యాయులతో పాఠశాలల పర్యవేక్షణ బృందాల ఏర్పాటు ప్రభుత్వ విద్యా రంగానికి నష్టదాయకమని, అట్టి చర్యలను మానుకొని, తరగతికో ఉపాధ్యాయుడిని ఇచ్చి పూర్తిస్థాయి పర్యవేక్షణాధికారులను నియమించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిటిఎఫ్ దేవరుప్పుల మండల కమిటి అధ్యక్షులుగా టి. శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా ఎస్. నవీన్ ఐ. అరుణోదయ కుమారి జ్ఞానానంద కీర్తి ప్రధాన కార్యదర్శి గా జి. శంకరయ్య కార్యదర్శులుగా ఎండి. జహంగీర్ వి. దిలీప్ రెడ్డి కె. సోమన్న జిల్లా కౌన్సిలర్స్ ఇ. రాంరెడ్డి జి. కళావతి ఎం. శ్రీనివాసాచారి ఆడిట్ కమిటీ కన్వీనర్ యు. శ్రీనివాసులు సభ్యులు ఎన్. నర్మద ఎండి. ఖాజా నసీరుద్దీన్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక జ్వాల సంపాదక వర్గ సభ్యురాలు జి కళావతి జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాస చారి మండల శాఖ బాధ్యులు జి. శంకరయ్య పాల్గొన్నారు.

## పత్తి పంట ఎకరాకు 12 క్వింటాళ్ల నిబంధన అమలు చేయాలి

### - సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్





దేవరుప్పుల నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): ఎకరాకు ఎడు క్వింటాళ్ల పత్తి పంటను మాత్రమే కోనుగోలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం అనడం సిగ్గుచేటని పన్నెండు క్వింటాళ్ల పత్తి పంట కోనుగోలును చేయాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ అన్నారు. గురువారం మండల సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో పత్తి రైతుల సమస్యలపై మండలంలోని బంజర గ్రామ పరిధి వినాయక జిన్నింగ్ మిల్, ధర్మగడ్డ తండా గ్రామ మరిది లక్ష్మి శ్రీనివాస మిల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎండి అబ్బాస్ మాట్లాడుతూ ఆధిక వర్షాల వలన తేమ శాతం ఎక్కువగా ఉందని రైతులు ఆధిక వర్షాలతో నష్టపోగా కేంద్ర ప్రభుత్వం నియమనిబంధనతో మిల్లర్లు రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. రైతులకు ఆంక్షలు పెట్టి పెట్టుబడిదారులకు అన్ని రాయితీలు ఇస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్ జిల్లా కమిటీ సభ్యులు ఉపేందర్ నరేందర్ మండల నాయకులు యాదిరెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం





జనగామ జిల్లా.సూర్య ప్రతినిధి నవంబర్ 20 మేజర్ న్యూస్) రఘునాథ్ పల్లి మండల కేంద్రంలో రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో పార్టీని బలోపేతం చేయడానికి ఆర్ఆర్ బంగ్లా గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య ఉద్దేశం రామన్న స్థానిక సంస్థ ఎలక్షన్లలో పార్టీని బలోపేతం చేసి సర్పంచ్ ఎంపీటీసీ స్థానాలు గెలిచే విధంగా అందరు కలిసికట్టుగా పని చేయాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చంద్రరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, మాజీ సర్పంచ్ బక్క యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు బక్క కొమురయ్య,మారబోయిన కనకరాజు,బక్క జంపన్న, కీర్తి శ్రీను, తోట ఉపేందర్, బక్క ప్రశాంత్, మడుపు రాజేష్, సాదం రమేష్, మెరుగు ఉప్పలయ్య,పుట్టపాక గణేష్, కడారి రవి గుడి కంటి బుచ్చమ్మ, మద్దెల వజ్రమ్మ. మడుపు అంజమ్మ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రాజ్యాంగ విశిష్టతపై సదస్సుల పోటీలు




భీమదేవరపల్లి, నవంబర్ 20(మేజర్ న్యూస్ సూర్య): యువతలో భారత రాజ్యాంగ విశిష్టతపై అవగాహన పెంపొందించడానికి, నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జేఏసీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు, సదస్సులు నిర్వహించనున్నట్లు నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ ద్యాగల సారయ్య తెలిపారు. గురువారం ముల్కనూర్ ఎస్ఆర్టి కళాశాలలో వారు పోటీల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ నెల 22న ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం కళాశాల స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 24న జరగనున్న ప్రత్యేక సదస్సులో కాకతీయ యూనివర్సిటీ లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిమ్మ సుదర్శన్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఈ నెల 26న హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి సదస్సు జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్. వాగీషన్ రాజ్యాంగ విశిష్టతపై ప్రసంగించనున్నారని వివరించారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రత్యేక బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెప్యాల ప్రకాష్, రేణికుంట్ల బిక్షపతి, డాక్టర్ ఏదులాపురం తిరుపతి, చుంచు ఐలయ్య, ఎదులాపురం మొగిలి, గాండ్ల పద్మ, వేముల జగదీష్, పెట్టెం కుమారస్వామి, తాళ్లపల్లి ప్రభాకర్, ఎల్.బీ. మల్లేశం, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై వరి ధాన్యం ఆరబెట్టవద్దని వెస్ట్ జోన్

## డీసీపీ రైతులకు విజ్ఞప్తి ఉల్లంఘనపై కఠిన చర్యలు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 20 మేజర్ న్యూస్) :వెస్ట్ జోన్ డీసీపీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ రహదారులపై వరి ధాన్యం ఆరబెట్టడం ప్రమాదకరమని స్పష్టం చేశారు. రహదారులను వాహన రాకపోకలకు సురక్షితంగా ఉంచడం అందరి బాధ్యత అని గుర్తుచేశారు.రహదారులపై వరి ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి.రహదారిపై వరి ధాన్యం పడి ఉండటం వాహనాల సజావుగా వెళ్లే మార్గాన్ని అడ్డుకుంటుంది. వాహనదారులు వేగం తగ్గించుకోవడం, మార్గం మార్చుకోవడం, ఇరుకైన ప్రదేశాల్లో వాహనాలు నడపడం వంటి పరిస్థితులు ఏర్పడి ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు వరిపై జారిపడి పడిపోయే ఘటనలు నమోదు అవుతున్నాయి.అత్యవసర సేవల వాహనాలు అంబులెన్సులు, ఫైర్ సర్వీస్, పోలీసు వాహనాలు ఆలస్యానికి గురై ప్రభావితమవుతున్నాయి. రహదారి ప్రజలందరికీ చెందినది. రహదారులు ప్రజల ప్రయాణ సౌకర్యం కోసం నిర్మించబడినవని, ధాన్యం ఆరబెట్టడానికి వినియోగించడం చట్టపరంగా తప్పు మాత్రమే కాకుండా, ఇతరుల ప్రాణాలకు హాని చేసే చర్యగా పరిగణించబడుతుందని అధికారులు పేర్కొన్నారు .రైతులకు డీసీపీ సూచనలు ధాన్యం ఆరవేసే ప్రత్యామ్నాయ ప్రదేశాలను వినియోగించుకోవాలి .గ్రామ పంచాయతీలు, రైతు బంధువులు, ధాన్యం వ్యాపారులు కలిసి రహదారులకు దూరంగా ఖాళీ ప్రదేశాల్లో ఆరబెట్టే విధానాన్ని అనుసరించాలని డీసీపీ సూచించారు. ఇప్పటికే రహదారులపై వరి ఆరబెడుతున్న రైతులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఉల్లంఘనపై చర్యలు రహదారులపై వరి ఆరబెట్టడం కొనసాగిస్తే సంబంధిత రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని డీసీపీ హెచ్చరించారు.ప్రజల ప్రాణ భద్రతకే ప్రాధాన్యం ఇవ్వాలని, అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# కొత్తకొండలో దేవాలయం పక్కనే వైన్స్

- అప్కారీ శాఖ నిబంధనలు ఎక్కడ ?
- అధికారుల స్పందన కోసం స్థానికుల డిమాండ్

భీమదేవరపల్లి, నవంబర్ 20 (మేజర్ న్యూస్ సూర్య): ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయానికి అతి సమీపంలోనే వైన్స్ దుకాణం నడుస్తుండటం భక్తుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. పాఠశాలలు, దేవాలయాలు, ప్రధాన రహదారుల సమీపంలో మద్యం దుకాణాలను నిషేధించాలని ఎక్సైజ్ నిబంధనలు ఉన్నా, కొత్తకొండలోని మద్యం దుకాణానికి మాత్రం అవే నిబంధనలు వర్తించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. దేవాలయ కమాన్‌కు దగ్గరగా వైన్స్ ఉండటంతో ప్రతి సోమవారం జరిగే వారసంతకు వచ్చే మహిళలు, భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని కాంగ్రెస్ మండల కార్యదర్శి మాడుగుల సంపత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయ పరిసరాల్లో ఖాళీ సీసాలు పగలగొట్టి పడేయడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆయన మండిపడ్డారు. ఒకసారి ప్రజా నిరసనలతో దేవాలయం నుంచి దూరంగా తరలించిన వైన్స్%ో% మళ్లీ అదే ప్రదేశానికి వచ్చి ఎలా చేరిందో అధికారులు క్లారిటీ ఇవ్వాలని ప్రశ్నించారు. నిబంధనలు అందరికీ ఒకేలా అమలవ్వకపోవడమేనా? లేక ఎవరికైనా ప్రత్యేక మినహాయింపులున్నాయా? అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అప్కారీ శాఖ అధికారులు స్పందించి, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ వైన్స్ షాప్‌ను దేవాలయం పరిసరాల నుంచి వెంటనే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




# పలు బాధిత కుటుంబాలకు పరామర్శ

- అధైర్య పడొద్దు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది
- టిపిసిసి వైస్ చైర్మన్ ఝాన్సీ రెడ్డి





దేవరుప్పుల నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా మండలంలోని కామారెడ్డిగూడెం బంజర కోలుకొండ నీర్మాల పెద్దమడూర్ చిన్నమడూర్ పలు గ్రామాలలో పర్యటించి ఇటీవల మృతిచెందిన కుటుంబాలను, అనారోగ్యానికి గురైన బాధితులను ప్రత్యక్షంగా కలసి పరామర్శించి అధైర్య పడొద్దు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలిస్తుందని ధైర్యాన్ని చెప్పి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మండల ముఖ్య నాయకులు మండల యువజన నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేసిన ఎమ్మెల్యే



కొడకండ్ల నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలంలో ని పాకాల గ్రామంలో ఉన్నఎంపీ యు పి ఎస్ సి పాఠశాలలో గురువారం పాలకుర్తి శాసనసభ నియోజకవర్గం శాసనసభ్యురాలు శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి చే పాఠశాల విద్యార్థులను స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ చేయనైనది స్పోర్ట్స్ ఇన్ దాతలు తోటి యుగంధర్ రెడ్డి, నారెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందే సుధాకర్ పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ నా రెడ్డి రవళి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేష్ నాయుడు పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 58 వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవం





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 20 మేజర్ న్యూస్): జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ – జిల్లా కేంద్ర గ్రంథాలయం లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన గనులు అని ప్రతీ ఒక్కరూ విధిగా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా భవిష్యత్ లో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించడం జరిగింది. మరియు గ్రంథాలయ సంస్థ వారు మంచి వాతావరణం లో పిల్లలకు ఈ పోటీలు నిర్వహించడాన్ని బట్టి వారిని అభినందించడం జరిగింది. తదనంతర కార్యక్రమాలు సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు వారోత్సవాల సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి మార్కెట్ కమిటీ చైర్మన్ భానుక శివ ప్రసాద్ మరియు ఇతర పెద్దల చేత బహుమతులు అందించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు కవులు, రచయితల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, సత్కారం చేయడం జరిగింది.

# పౌర హక్కుల దినోత్సవాన్ని జరపాలి

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ అర్షం అశోక్
- ప్రజా సంఘాల ఛైర్మన్ మాదాసి సురేష్



ఆత్మకూరు నవంబర్ 20, మేజర్ న్యూస్ (సూర్య): జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫారసు మేరకు ప్రతి నెల 30 తేదిన పౌర హక్కుల దినోత్సవాన్ని జరుపాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్,ప్రజా సంఘాల జెఎసి జిల్లా ఛైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆత్మకూరు తహాశీల్దార్ ఎన్ .జగన్మోహన్ రెడ్డికి వారు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవాన్ని కొన్ని నెలలుగా జరుపక పోవడం వలన పౌరులకు హక్కులపై అవగాహన లేకుండా పోతుందని అన్నారు.తహాశీల్దార్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇకపై మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రతినెలా పౌర హక్కుల దినోత్సవాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగయ్యపల్లి గ్రామ బిజెపి అధ్యక్షుడు పోగుల యాదగిరి,దళిత సంఘాల నాయకులు మాదాసి స్వామి,మాదాసి ప్రభాకర్, మల్లస్వామి, మాదాసి సాంబయ్య పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా సాధించిన ఎంఈవో కళావతి

- ఎంఈవో కళావతిని సన్మానించిన పిఆర్టియుటిఎస్ మండల శాఖ



దేవరుప్పుల నవంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల విద్యాశాఖ అధికారిని జి. కళావతి ఇటీవల పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా పిఆర్టియుటిఎస్ దేవరుప్పుల మండల శాఖ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండల విద్యాశాఖను రాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచడానికి కృషి చేస్తానని, నాతోపాటు మండలంలోని ఉపాధ్యాయులందరూ శక్తి వంచన లేకుండా కృషిచేసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడుతూ మండలానికి రాష్ట్రంలో మంచి గుర్తింపు రావడానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గోలి తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి ఓడపల్లి ప్రవీణ్ కుమార్ గౌరవ రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు రాజు నిహారిక లలిత జ్యోతి పద్మావతి రాజు స్వప్న నర్మద వెంకన్న సత్యనారాయణ చంద్రశేఖర్ కీర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ



భీమదేవరపల్లి, నవంబర్ 20(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి గురువారం పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు జరిగిన కొనుగోలు వివరాలు, ధాన్యం పరిమాణం, బస్తాల తూకాలు గురించి సంబంధిత అధికారులను ఆరా తీశారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకంలో అందజేస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాల సౌకర్యాలు, భోజనం నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఎంఈఓ సునీత రాణి, ఏవో పద్మ, ఏపిఎం వేణు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కల్వల మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో విద్యార్థుల అవస్థలు..

- అల్పాహారం లేక పస్తులు ఉంటున్న విద్యార్థులు
- సరైన భోజనం లేక విద్యార్థుల అవస్థలు
- విద్యార్థుల ధర్నా..





కేసముద్రం,నవంబర్ 20: కేసముద్రం మండలం, కల్వల గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం నందు అల్పాహారం లేక పస్తులు ఉంటున్నామని, తమకు సరియైన భోజనం అందించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థినులు వసతి గృహంలో ధర్నాకు దిగిన సంఘటన గురు వారం చోటుచేసుకుంది. పలువురు విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజులుగా కల్వల మోడల్ స్కూల్లో ఉన్న బాలికల వసతి గృహం నుండి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం అల్పాహారం ఇవ్వవలసి ఉండగా నిర్వాహకులు సమయానికి ఇవ్వక పోవడంతో పస్తుల తోనే చదువులకు వెళుతున్నారు. ఈ క్రమంలో బుధవారం సైతం ఉదయం ఇవ్వాల్సిన అల్పాహారం విద్యార్థులకు ఇవ్వకపోవడంతో పస్తులతోనే పాఠశాలకు వెళ్లారు. ఈ విషయమై బుధవారం కేసముద్రం మండల తహసీల్దార్, ఎంపీడీవో, ప్రిన్సిపాల్ సైతం విచారణ చేసిఇలాంటి పరిస్థితులు పునరావృత్తం కావద్దని నిర్వాహకులను హెచ్చరించారు. అయినప్పటికీ గురు వారం సైతం విద్యార్థులకు అల్పాహారం ఇవ్వకపోవడం తోపాటు, అధికారుల సాక్షిగా విద్యార్థులకు పెట్టిన భోజనంలో ఉన్న పురుగులను అధికారులకు చూపించి విద్యార్థులు ధర్నాకు దిగారు.తమకు ఈ నిర్వాహ కులు వద్దు, మార్చాలని జిల్లా కలెక్టర్ వచ్చే వరకు ధర్నా విరమించేది లేదం టూ విద్యా ర్థులు భీష్మించారు. విషయం తెలుసుకున్న జిల్లా అధికారి విజయ్ కుమారి జి సి డి ఓ హుటాహుటిన సంఘట స్థలానికి చేరుకొని విద్యార్థి నిలకు ఉన్న సమస్యలపై స్థానిక మండల తహసీల్దార్ వివేక్, ఎంపీ డీవో క్రాంతి,ఎస్సై క్రాంతి కిరణ్ సమక్షంలో విద్యార్థుల కష్టాలను అడిగి తెలుసు కుని విద్యార్థినిలకు మానసికంగా ఇబ్బందు లకు గురిచేసిన గురిచేసిన కేర్ టేకర్, ఏఎన్ఎం తోపాటు విద్యార్థులకు వంటలు వండే నిర్వాహకులకు షోకా జ్ నోటీసులు జారీ చేయడంతో పాటు వసతి గృహంలో ఇలాంటి పరిస్థి తులు చోటు చేసుకోకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బండి సంజయ్ పై అక్రమంగా మోపిన కేసు కొట్టివేత పై బీజేపీ నేతల హర్షం



జనగామ జిల్లా.సూర్య ప్రతినిధి నవంబర్ 20 మేజర్ న్యూస్ : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా మోపిన కేసు హైకోర్టు కొట్టి వేయడం జరిగింది.ఈ కేసు విషయంలో చివరికి ధర్మమే గెలిచిందని బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ తెలిపారు. కేసు కొట్టి వేసిన సందర్భంగా జనగామ జిల్లా కేంద్ర చౌరస్తాలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సౌడ రమేష్ మాట్లాడుతూ అక్రమ కేసులు మోపిన టిఆర్ఎస్ పార్టీ ఈరోజుఅక్రమ కేసులు మోపిన టిఆర్ఎస్ పార్టీ ఈరోజు తెలంగాణలో గల్లంతయిందని తెలంగాణలో అవినీతి కొన్ని రోజులు రాజ్యమేలిన అంతిమంగా విజయం ధర్మాన్నే వరిస్తుందని దీనికి బండి సంజయ్ కేసే ఉదాహరణ అని బండి సంజయ్ ధర్మం కోసం దేశం కోసం పాటుపడే మహెూన్నతమైన వ్యక్తి అని లక్షలాదిమంది కార్యకర్తలు బండి సంజయ్ గారి వెనక ఉన్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాలర్ చంద్రగుప్త డాక్టర్ కర్నూల్ బిక్షపతి,డాక్టర్ శశిధర్ గుప్తా,పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ద జగదీష్, తోకల హరీష్, బీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గోధుమల అశోక్, సీనియర్ నాయకులు కీర్తి నరసయ్యాజ్ బింగి రమేష్, కాసుల శ్రీనివాస్, బీసీ మోర్చా జిల్లా నాయకులు చంద్రం గోనె అమరేందర్,గోనె అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై జరుగుతున్న కుట్రలపై సహించేది లేదు

- బిఆర్ఎస్ జనగామ పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి నవంబర్ 20 మేజర్ న్యూస్ : కేటీఆర్ పై కక్ష సాధింపు చర్యలు కొనసాగు తున్నాయి. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో దొంగఓట్లతో గెలిచి అదే దౌర్జన్యాన్ని ఇంకా ప్రదర్శిస్తు న్నారు. గవర్నర్ మీద ఒత్తిడి తెచ్చి కేసులు పెడుతున్నారు. ఎలాంటి కేసుల నైనా ఎదురుకుంటాం. మా వెంట ప్రజలు ఉన్నారు. న్యాయ స్థానా లపై మాకు నమ్మకం ఉంది. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని నువ్వు ఇచ్చిన హామీలు అమలు చేయాలి లేదంటే ప్రజలే మీకు స్థానికసంస్థల ఎన్నికల్లో బుద్ధి చెపుతారు.

# చేప పిల్లలను వెనక్కి పంపిన మత్స్యకార్లు

ఆత్మకూరు నవంబరు 20, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు పెద్ద చెరువులో విడుదల చేయడానికి తెచ్చిన చేప పిల్లలు చిన్న సైజ్ లో ఉన్నాయని చెరువులో పెంపకానికి అణువుగా లేవని స్థానిక మత్స్యకార్లు వెనక్కి పంపింట్లు తెలిపారు.చెరువులో గత వాన కాలంలో విడుదల చేసిన చేప పిల్లలకు ప్రస్తుతం పంపిణీ చేస్తున్న చేప పిల్లలకు సైజ్ లో అధిక వ్యత్యాసం ఏర్పడే అవకాశం ఉందనే కారణతో చెప పిల్లలను వెనక్కి పంపినట్లు మత్స్యకారులు తెలిపారు.